




పేద పిల్లల చదువులకు తోడ్పాటు

మాకు నలురుగు సంతానం. నలుగురు అమ్మాయిలు చదువుతున్నారు. వీరిలో శ్రావణి ఎనిమిదో తరగతి, సుభాషిణి ఆరు, శ్రీదేవి మూడో తరగతి చదువుతున్నారు. శుక్రవారం బ్యాంకు ఖాతాలో ముగ్గురు అమ్మాయిలకు రూ. 39 వేల జమ అయినట్లు మెసేజ్ వచ్చింది. పెద్ద అమ్మాయి ఈ ఏడాది పదో తరగతికి చేరింది. తల్లికి వందనం జాబితాలో పదో తరగతి చదువుతున్న జ్యోతి పేరు లేదు. గత ప్రభుత్వం ఒక్కరికే అమ్మఒడి ఇచ్చింది. మాలాంటి పేదవాళ్ల బిడ్డల చదువుకు ఆర్థిక తోడ్పాడునిచ్చింది.

- వల్లెపు శివమ్మ, గంగులప్ప బోడెద్దులపల్లి, ఓబులదేవచెరువు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు


మాకు ముగ్గురు సంతానం. ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగపిల్లవాడు. అందరూ చదువుతున్నారు. పెద్దమ్మాయి ఏకాంత తొమ్మిదోతరగతి, రెండో అమ్మాయి ప్రార్థన 8వ తరగతి, కుమారుడు మురళీమోహన్‌రాజ్ నాల్గో తరగతి మా గ్రామం లోనే చదువుకుంటున్నారు. ముగ్గురు పిల్లలకు రూ. 39 వేలు బ్యాంకులో జమ అయింది. ఎంత మంది పిల్లల్లు అంటే అందరికీ తల్లికివందనం పథకం వర్తింపజేస్తామని మాట ఇచ్చి నిలబెట్టు కున్నారు.

- జలజాక్షి, కేంకర, అమరాపురం



తల్లికి వందనం..

వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు తెరుస్తున్నారంటే.. ఒక వైపు పిల్లలు బడికి వెళ్లడానికి భారంగా భావిస్తే.. తల్లిదండ్రులు ఖర్చుల భారంతో భయపడిపోయేవారు. అటు వ్యవసాయం, ఇటు పిల్లలు చదువులు దేన్నీ వదులుకోలేక గ్రామీణులు సతమతమయ్యేవారు. కానీ ఈసారి బడి ప్రారంభమైన మరుసటి రోజే 'తల్లికి వందనం' కింద నగదు జమ కావడంతో తల్లిదండ్రులకు ఎంతో ఊరటనిస్తోంది.



జలజాక్షి, కేంకర, అమరాపురం బ్యాంకు ఖాతాకు రూ.39 వేలు నగదు జమ

అక్షరనందనం..!

- జిల్లాలో 2,09,185 మంది విద్యార్థులకు లబ్ధి
- తల్లుల ఖాతాలో రూ.271.94 కోట్ల జమ
- కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నా వర్తింపు

పుట్టపర్తి/న్యూస్‌నెట్‌వర్క్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'తల్లికి వందనం' పథకం కింద బ్యాంకులో నగదు జమ అవుతోంది. శుక్రవారం ఉదయం మెసేజ్‌లతో ఫోన్లు మోత మోగాయి. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికివందనం పథకం వర్తింపుతో ఆ కుటుంబాల్లో అక్షర నందనం కనిపించింది. టీడీపీ సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా తల్లికి వందనం పథకాన్ని గురువారమే అమలుకు శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది రెండో తరగతి నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు తల్లికివందనం అందించారు. జిల్లాలో ఈ పథకం కింద 2,09,185 మంది విద్యార్థుల అర్హులుకాగా 1,36,880 మంది తల్లుల బ్యాంకు ఖాతాల్లోకి జమ ప్రక్రియ ప్రారంభమైంది. ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున రూ. 313.77 కోట్లు అందించాల్సి ఉండగా.. రూ. 2వేలు పాఠశాలల నిర్వహణకు నిధుల మళ్లింపు పోనూ ఒక్కొక్కరికి రూ. 13 వేల చొప్పున జమ చేస్తున్నారు. ఈ లెక్కన జిల్లాకు 271.94 కోట్లు నగదు రానుంది. ఇద్దరు పిల్లలకు రూ. 26 వేలు, ముగ్గురు ఉంటే రూ. 39 వేలు, నలుగురు ఉంటే రూ. 52 వేల చొప్పున అందుకుంటున్నారు. అర్హత సాధించిన పిల్లల్లో తల్లి లేని పక్షంలో తండ్రి లేదా సంరక్షకుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నారు. అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు అమలు చేస్తున్నారు. ఒకటో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అడ్మిషన్లు పూర్తయ్యాక జమ చేస్తారు.


ముగ్గురు పిల్లలతో ఆనందం పంచుకుంటున్న తల్లి ఈశ్వరమ్మ

చాలా సంతోషంగా ఉంది

నాకు ముగ్గురు పిల్లలు. ఇద్దరు కుమారులు ఒక కుమార్తె. మాది వ్యవసాయ కుటుంబం. పిల్లలు మార్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. తల్లికి వందనం పథకం ద్వారా నా ఖాతాలోకి రూ. 39 వేలు పడినట్లు మెసేజ్ వచ్చింది, చాలా సంతోషంగా ఉంది.

- ఈశ్వరమ్మ, మార్లపల్లి, పుట్టపర్తి మండలం


తల్లికి వందనం జమ అయిన పిల్లలతో తల్లి

పండుగ రోజు

మాకు ముగ్గురు బాలికలు సంతానం. అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. ఫిర్దోష్ 9వతరగతి, ఆలియా ఏడు, అయేషా 3వతరగతి చదువుతున్నారు. గత ప్రభుత్వంలో ఒక్కరికి మాత్రమే పడేది. ముగ్గురికి రూ.39వేలు ఖాతాల్లో జమ అయింది. కూలి పనులు చేసుకుని జీవనం చేసే మాకు నిజంగా పండుగ రోజు. మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు.

- దాదాపీర్, షాహీనా దంపతులు, నల్లచెరువు

చంద్రబాబుకు రుణ పడి ఉంటాం

నేను గార్మెంట్స్‌లో, నాభర్త ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాం. చంద్రబాబు మాపాలిట దేవుడిలా వచ్చి ముగ్గురు పిల్లలకు రూ.39వేలు మా ఖాతాలో పడింది. ఒక్కసారిగా ఇంత మొత్తం పడటం ఎంతో సంతోషంగా ఉంది. ముగ్గురు ఆడపిల్లలకు ఒక జత కమ్మలు తెచ్చుకుంటాం. మా అబ్బాయిని ఈసారి ఒకటో తరగతికి చేర్పిస్తున్నాం. మా పిల్లలు పుష్ప ఆరో తరగతి, జ్ఞానేశ్వరి నాలుగు, మౌనిక రెండో తరగతి చదువుతున్నారు.

- రత్నమ్మ, కొటిపి, హిందూపురం


పిల్లలతో కొటిపికి చెందిన రత్నమ్మ

ఆనందంగా ఉంది

నాకు ఇద్దరు పిల్లలు. మాఆయన ఆటోడ్రైవర్. నేను కూలిపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. పుట్టపర్తిలోని శ్రీవిద్యానికేతన్‌లో చదువుకుంటున్నారు. తల్లికి వందనం పథకం ద్వారా మాఖాతాలోకి రూ.26వేలు పడింది. చాలా ఆనందంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు మేలు మరువలేము.

- శ్యామల, పుట్టపర్తి


ఆనందం వ్యక్తం చేస్తున్న తల్లి శ్యామల

ఒకే ఇంట్లో ముగ్గురికి..

బుక్కపట్నం మండల కేంద్రానికి చెందిన చంద్ర, శశికళ దంపతులకు ముగ్గురు సంతానం, శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం పథకం కింద కొత్తచెరువు నారాయణ ప్రైవేటు స్కూలులో చదువుతున్న హితేష్‌మాధవ్, హర్షిని, షార్వానీ కలవలపిల్లలకు ముగ్గురికి కలిపి రూ.39వేలు జమ చేశారు. డబ్బులు జమకావడంపై తల్లిదండ్రులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖమంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.


బుక్కపట్నంలో అమ్మకు వందనం అందుకున్న విద్యార్థులు

15లోపు ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఆధార్ లింక్ పూర్తి చేయాలి

పుట్టపర్తి రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): తల్లికివందనం పథకం కింద ఎస్సీ, ఎస్టీ ఇంటర్ విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడానికి ఈనెల 15లోపు వారి బ్యాంకుఖాతాకు ఆధార్‌లింక్ పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి జిల్లా సాంఘిక సంక్షేమశాఖ సంచాలకుడు శివరంగప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో 1027 మంది ఇంటర్ చదువుతున్న ఎస్సీఎస్టీ విద్యార్థులు తమ ఖాతాలకు ఆధార్ లింక్ చేసుకోలేదన్నారు. సదరు విద్యార్థుల పేర్లు, చిరునామా, ఫోన్‌నెంబర్లు సంబంధిత సచివాలయ సిబ్బంది పంపారని తెలిపారు. విద్యార్థుల కుటుంబాలను వ్యక్తిగతంగా కలసి విద్యార్థి ఆధార్ నెంబరును బ్యాంకు ఖాతాకు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్‌లో మ్యాపింగ్ చేయాలన్నారు. అందుకు సంబంధించిన ప్రక్రియను ఈనెల 15లోపు పూర్తీచేయాలని పేర్కొన్నారు.



ఏమిటిది మాస్టారూ..!

బదిలీలు.. ఉద్యోగోన్నతికి దొడ్డిదారి

- లేని రోగాలు ఉన్నట్లు ధ్రువపత్రాలు
- ప్రిఫరెన్షియల్ కేటగిరీలో అక్రమార్కులు
- మునుపెన్నడూ లేనన్ని జబ్బుల దరఖాస్తులు
- ముక్కున వేలేసుకుంటున్న సహోపాధ్యాయులు

7

హో.. షన్లు..!

- ఖాళీ చూపకుండానే బదిలీ ఆప్షన్లు
- బెంబేలెత్తుతున్న స్టాఫ్ నర్సు

7

ఫార్మసీ ఫలితాల విడుదల

అనంతపురం సెంట్రల్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫార్మసీ పరీక్షల ఫలితాలను డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ ప్రొఫెసర్ నాగప్రసాద్ నాయుడు శుక్రవారం విడుదల చేశారు. ఏప్రిల్, మే నెలల్లో బి.ఫార్మసీ ప్రథమ సంవత్సరం ఒకటో సెమిస్టర్(ఆర్23) రెగ్యులర్, సప్లిమెంటరీ (ఆర్15, 19)పరీక్షలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు ఫలితాల కోసం జేఎన్టీయూ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. కార్యక్రమంలో సీఈ ప్రొఫెసర్ శివప్రసాద్, ఏసీఈలు శ్రీధర్, అంకారావు పాల్గొన్నారు.


ఫలితాలను విడుదలచేస్తున్న నాగప్రసాద్ నాయుడు

యథేచ్ఛగా ఇసుక తరలింపు..!

చిత్రావతి, వంగపేరు
నదుల లూటీ..!
పుట్టపర్తి, కొత్తచెరువు వద్ద రాత్రింబవళ్లు తవ్వకాలు

- ఎస్పీ నివాసం ముందే అక్రమార్కుల నిర్వాకం
- భారీగా డంపుల ఏర్పాటు
- అక్రమార్జనలో అధికార పార్టీ నాయకులు

పుట్టపర్తి టౌన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఇప్పుడుకాక పోతే మరెప్పుడు అనే రీతిలో జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో అధికార పార్టీ నాయకులు అక్రమ సంపాదనకు నడంబిగించారు. చిత్రావతినదిలోని ఇసుక తరలింపును ప్రధాన ఆదాయవనరుగా మార్చుకున్నారు. రాత్రింబవళ్లు యంత్రాలతో ఇసుకను అక్రమంగా తవ్వి తరలిస్తున్నారు. కొత్తచెరువు మండలంలోని వంగతేరు నది ఇసుకను మొత్తం తరలించి డంపు చేశారు. జిల్లా కేంద్రం సమీపంలోని వాగులు, వంకల్లో ఇసుక తోడేస్తున్నారు. పుట్టపర్తిలోని చిత్రావతి నదికి ఎదురుగానే ఎస్పీ నివాసం ఉంది. ఎస్పీ నివాసానికి రెండువందల మీటర్ల దూరంలోనే గత కొద్దిరోజులుగా చిత్రావతి నదిలో ఎక్స్‌కవేటర్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా పట్టించుకోకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. కొంతమంది అధికార పార్టీ నాయకులు రాత్రింబవళ్లు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. ఈ తతంగమంతా బహిరంగంగా జరుగుతున్నా పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఏ ఒక్కరూ పట్టించుకోలేదు. అధికారుల అండదండలతోనే ఇసుక అక్రమాలు జరుగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఇలా తవ్విన ఇసుకను సమీప ప్రాంతాల్లోనే డంపు చేస్తున్నారు.

వంగపేరు నదిని తోడేశారు..

పుట్టపర్తి సమీపంలోని చిత్రావతి నది తరువాత కొత్తచెరువు మండలంలోని వంగపేరు నదిలో అత్యధికంగా ఇసుక లభిస్తుంది. కొత్తచెరువు మండలానికి చెందిన ఇద్దరు అధికారపార్టీ నాయకులు ఈ నదిలో విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు జరిపి తోడేశారు. వంగతేరు నది పరివాహక ప్రాంతాలైన బండ్లపల్లి, భైరాపురం, పోతులకుంట, అప్పలవాండ్లపల్లి, ఎర్రపల్లి, మరకుంటపల్లి, చెన్నమరాజుపల్లి తదితర ప్రాంతాల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. తవ్విన ఇసుకను సమీపంలోనే డంపు చేశారు. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.


లోచర్ల సమీపంలోని హంద్రీనీవా కాలువ వద్ద గుట్టగా పోసిన ఇసుక


చిత్రావతి నదిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్న దృశ్యం

హంద్రీనీవా పనులకు అక్రమ ఇసుక

సత్యసాయి జిల్లాలో 230 కిలోమీటర్ల పొడవునా హంద్రీనీవా కాలువ సిమెంట్ లైనింగ్ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ పనులకు భారీ ఎత్తున ఇసుక అవసరం ఉండడంతో ఇదే అదునుగా అధికార పార్టీ నాయకులు చిత్రావతి, వంగతేరు నదుల నుంచి అక్రమంగా తవ్వి తీసిన ఇసుకను తరలిస్తున్నారు. ముదిగుబ్బ మండలంలోని ఉప్పలపాడులో ప్రభుత్వ ఇసుక రీచ్ నుంచి పుట్టపర్తికి ఇసుక తరలించడానికి ఒక టిప్పర్‌కు రూ. 15వేలు ఖర్చు అవుతుంది. దీంతో పుట్టపర్తి సమీపంలోని చిత్రావతి, వంగతేరు నదిలో ఉన్న ఇసుకను అతి తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. హంద్రీనీవా కాలువ సిమెంట్ లైనింగ్ పనులను కాంట్రాక్టు దక్కించుకున్న సంస్థ తక్కువ ధరకే స్థానికంగా ఇసుక దొరుకుతుండడంతో అక్రమార్కులను ప్రోత్సహించడం విమర్శలకు దారి తీస్తోంది.

తప్పిన పట్టు..!

- భారీగా తగ్గిన మల్బరీ సాగు విస్తీర్ణం
- నీరు, ప్రోత్సాహకాల కొరతతో కనుమరుగు



6

కమిటీ ఉండీ వృథా..!

వేసవి క్రీడా శిబిరాల నిర్వహణలో నిర్లక్ష్యం

- శాప్ నిధులిచ్చినా.. ఖర్చు చేయని దుస్థితి
- సామగ్రి ఇవ్వకుండానే క్యాంపుల ముగింపు
- తక్కువ మందితో మమ అనిపించిన వైనం



డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో సమ్మర్ కోచింగ్‌లో క్రీడాకారులు (ఫైల్)

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): వేసవి క్రీడాశిక్షణ శిబిరాల నిర్వహణకు నియమించిన జిల్లాస్థాయి కమిటీ పట్టనట్లు వ్యవహరించింది. ఎక్కువ మందికి శిక్షణ అందించాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించింది. కనీసం వచ్చిన నిధులతో క్రీడాసామగ్రి కొనుగోలు చేసి, క్రీడాకారులకు ఇవ్వకుండా కాలయాపన చేసింది. క్రీడా శిబిరాలే ముగిసినా.. నేటికీ పంపిణీ చేయలేదు. క్రీడాసామగ్రే లేకుండా శిబిరాలు ముగించేశారంటే నిర్వహణ ఏస్థాయిలో సాగి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చారన్న విమర్శలు మూటగట్టుకున్నారు.

మమ అనిపించారు..

ఏటా వేసవిలో క్రీడాశిక్షణ శిబిరాలు నిర్వహించేవారు. గత వైసీపీ ప్రభుత్వం వాటిని అటకెక్కించింది. వేసవి శిబిరాల ఊసేలేకుండా చేసింది. కొత్త ప్రభుత్వం మళ్లీ వేసవి శిబిరాలు న్విహించాలని నిర్వహించింది. ఐదేళ్ల తరువాత ఈ ఏడాది వేసవిలో శిబిరాలు ఏర్పాటు చేశారు. మే 1 నుంచి 31వ తేదీ వరకు క్యాంపులు నిర్వహించాలని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ(డీఎస్ఏ)కి ఆదేశాలు అందాయి. నిర్వహణకు జిల్లాలో జాయింట్ కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్‌డీఓ) కన్వీనర్‌గా, సభ్యులుగా పరిశ్రమల కేంద్రం జీఎం, డీఈఓను చేర్చారు. క్యాంపుల విషయాన్ని క్రీడాకారులకు తెలియజేయడంలోనే కమిటీ విఫలమైందన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఒక్కో శిబిరంలో 50మంది క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంది. క్షేత్రస్థాయిలో 15-25 మందితో సరిపెట్టేశారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వంద సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహించాలని శాప్ లక్ష్యంగా నిర్ధేశించింది. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో వంద శిబిరాలకుగాను 2,600 మంది హాజరైనట్లు డీఎస్ఏ అధికారుల రికార్డులు చెబుతున్నాయి.

శాప్ నిధులిచ్చినా..

ఉమ్మడి జిల్లాలో వేసవి క్రీడాశిక్షణ శిబిరాల నిర్వహణకు శాప్ నిధులు మంజూరు చేసింది. ఒక్కో శిబిరానికి రూ.7 వేలు చొప్పున కేటాయించింది. ఇందులో రూ.5వేలు క్రీడాసామగ్రి, రూ.1,500 కోచ్‌కి గౌరవ వేతనం, రూ.500 బ్యానర్ ఇతర ఖర్చులకు వెచ్చించాలని ఆదేశించింది. నిధులు మంజూరు చేసి 25 రోజులైంది. సమ్మర్ కోచింగ్ క్యాంపులు కూడా ముగిశాయి. విచిత్ర వేమిటంటే నేటికీ క్యాంపునకు హాజరైన వారికి క్రీడాసామగ్రి అందజేయలేదు. 25రోజులు సమయం ఉన్నా కమిటీ నిర్లక్ష్యం కారణంగానే క్రీడాసామగ్రి అందజేయలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. శాప్ మంజూరు చేసిన నిధులను పక్కదారి పట్టించే యోచనలో ఉన్నారనే ఆరోపణలు లేకపోలేదు.

ఆలస్యమైన మాట వాస్తవమే



నాణ్యమైన క్రీడాసామగ్రి తక్కువ ధరకే కొనుగోలు చేయాలని చేసిన ప్రయత్నంతో కొద్దిగా ఆలస్యమైంది. క్రీడాసామగ్రి కొనుగోలు చేసిన వెంటనే ఆయా శిబిరాల్లో సాధన చేస్తున్న వారికి అందిస్తాం. సమ్మర్ కోచింగ్ క్యాంపులు సజావుగా నిర్వహించాం.

- ఉదయ్‌భాస్కర్, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్‌డీఓ)

ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ఫలితాలు విడుదల

కొత్తచెరువు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) టెన్త్, ఇంటర్ పరీక్షా ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసిందని డీఈఓ కిష్టప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాలను డబ్యుడబ్యుడబ్యు.ఏపీఓపెన్‌స్కూల్.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. సత్యసాయి జిల్లాలో ఓపెన్ టెన్త్ పరీక్షలు 372 మంది రాయగా.. 243 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 65.32 శాతం ఉత్తీర్ణత నమోదయిందని వివరించారు. ఓపెన్ ఇంటర్ పరీక్షలు 774 మంది రాయగా.. 572 మంది ఉత్తీర్ణత సాధించడంతో 73.90 శాతం నమోదయిందని పేర్కొన్నారు. టెన్త్, ఇంటర్ జవాబు పత్రాల రీ కౌంటింగ్‌కు ఒక సబ్జెక్టుకు రూ.200 చెల్లించాల్సి ఉంటుందన్నారు. రీ వెరిఫికేషన్ (జవాబు పత్రం జిరాక్సు)కు ఒక సబ్జెక్టుకు రూ.1000 ఫీజు ఈనెల 25 తేదీలోగా చెల్లించాల్సి ఉంటుందని డీఈఓ తెలిపారు.

మళ్లీ సేంద్రియం వైపు...

సేంద్రియ సేద్యం వైపు రైతుల చూపు

దిగుబడులు పెరిగాయంటున్న కర్షకులు

కళ్యాణదుర్గం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): దశాబ్దాల కిందట మరచి పోయిన సేంద్రియ సాగు వైపు అన్నదాతలు ప్రస్తుతం మొగ్గు చూపుతున్నారు. రసాయన ఎరువుల వాడకంతో తడిసిమోపెడవుతున్న పెట్టుబడుల భారాన్ని తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వ్యవసాయశాఖ అధికారులు కూడా ప్రోత్సహిస్తుండటంతో రైతులు సేంద్రియ సాగు పట్ల ఆసక్తి చూపుతున్నారు. దీంతో సేంద్రియ ఎరువులకు డిమాండ్ పెరుగుతోంది. ఖరీఫ్ సీజన్‌లో ఎక్కువగా సేంద్రియ ఎరువులను ఉపయోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు.

భూసారం పెంపొందించుకునే దిశగా చర్యలు

రసాయనిక ఎరువులు ద్వారా కలుగుతున్న అనర్థాలపై రైతుల్లో చైతన్యం వచ్చింది. దీంతో భూసారాన్ని పెంపొందించుకునే దిశగా రైతులు అడుగులు వేస్తున్నారు. గొర్రెలు, మేకలు, పశువుల పేడను పొలాలకు తోలుతున్నారు. పశువులు లేని రైతులు ఇతర ప్రాంతాల్లో ఎరువులు కొని పొలాలకు తరలిస్తున్నారు. రసాయనిక ఎరువుల ధరలు రోజురోజుకు పెరుగుతుండటంతో ఆ ఎరువులు వాడే రైతులకు పెట్టుబడి పెరుగుతోంది. పైగా దిగుబడి కూడా ఆశించిన స్థాయిలో ఉండటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే రైతులు సేంద్రియ ఎరువుల వైపు మొగ్గు చూపుతున్నారు.

రెండు వేల హెక్టార్లకు పైబడి సాగు

ఖరీఫ్ కింద ప్రతి ఏటా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు రెండు వేల హెక్టార్లకు పైబడి వేరుశనగ పంటను సాగు చేస్తున్నారు. ఇందులో అంతర పంటలు కూడా సాగు చేస్తారు. ఇప్పుడు ఏ పంట సాగు చేయాలన్న మొదట సేంద్రియ ఎరువులను ఉపయోగించాలన్న ఆలోచనలో రైతులు ఉన్నారు. దీంతో పాటు కర్బూజా, కలింగర, టమోటా, గెనసగడ్డ, బొప్పాయి,



పొలంలో కుప్పలుగా కనిపిస్తున్న సేంద్రియ ఎరువు

మిర్చి, బీర పంటలకు కూడా సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తున్నారు. సేంద్రియ ఎరువులు వాడటం వలన వ్యవసాయ ఖర్చులు తగ్గడమే కాకుండా పంట దిగుబడులు పెరిగినట్లు రైతులు చెబుతున్నారు.

తక్కువ ఖర్చు



సేంద్రియ ఎరువుల వాడకంతో పెట్టుబడి ఖర్చు తక్కువగా ఉంటోంది. డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల వాడకం వల్ల భూమి గట్టి పడి పంటలకు రోగాలు ఎక్కువ వచ్చేవి. పశువుల పేడ వాడకంతో భూమి గుల్ల బారి ఎక్కువ కాలం భూమిలో సత్తువ ఉంటోంది. రోగాలు కూడా తక్కువే. అధిక పంట వస్తోంది. అందుకే ప్రతి ఏటా పశువుల ఎరువునే వాడుతా. పంటల దిగుబడి కూడా ఆశాజనకంగా ఉంది.

- రామాంజనేయులు, రైతు, కరిగానిపల్లి

అనేక లాభాలు

సేంద్రియ ఎరువు వాడకం ద్వారా రైతుకు అనేక లాభాలు చేకూరుతాయి. పశువుల పేడ చెత్తతో కూడిన సేంద్రియ ఎరువు వాడకం వల్ల పంట పొలాల్లో ఎక్కువ కాలం భూమిలో తేమ ఉంటుంది. తేమ ఉండటం వలన చీడపురుగులు నశిస్తాయి. తెగుళ్ల కూడా తక్కువే. రైతుకు తక్కువ ఖర్చు అధిక ఫలసాయం లభిస్తుంది.

- ఎల్లప్ప, ఏడీఏ, కళ్యాణదుర్గం డివిజన్

మంచి దిగుబడి



కర్బూజ, కళింగర పంటల సాగుకు సేంద్రియ ఎరువులు ఉపయోగిస్తే మంచి దిగుబడి సాధించవచ్చు. పంటలకు ఎటువంటి తెగుళ్ల రాకుండా సేంద్రియ ఎరువులు బాగా ఉపయోగపడతాయి. పేడ ఎరువుకు మంచి డిమాండ్ ఉంది. పశువుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడంతో సేంద్రియ ఎరువులకు ఆయా ప్రాంతాల్లో మంచి రేటు పలుకుతోంది.

- హరీష్, రైతు, కరిగానిపల్లి

సమాధాన్యం చెప్పేదెవరు..?

కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ

నెల దాటినా రైతుల ఖాతాల్లో జమకాని సొమ్ము

రూ.2.96 కోట్లు బకాయి

బొమ్మనహాళ్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించి.. 45 రోజులైనా నేటికీ డబ్బు జమకాలేదు. అధికారుల చుట్టూ తిరగడం అన్నదాతల వంతైంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలనీ, మద్దతు ధర కల్పిస్తామనీ, వెంటనే డబ్బు ఖాతాల్లో జమ చేస్తామని అధికారులు చెప్పారు. దీంతో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించారు. ఖరీఫ్‌లో విక్రయించిన ధాన్యం డబ్బులు 24 గంటల్లో జమ చేశారు. రబీలో కొనుగోలు చేసి 45 రోజులైనా డబ్బు రైతులు ఖాతాలో జమ కాలేదు. కుటుంబ అవసరాలు, ఖరీఫ్ సాగు పెట్టుబడులకు డబ్బుల్లేక అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం డబ్బు ఖాతాలో వేయాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. బ్యాంకు అకౌంట్లో జమైందా, లేదా అని తెలుసుకునేందుకు తరచూ ఫోన్ మెసేజ్‌లు, ఏటీఎంలో చెక్ చేసుకుంటున్నారు. ప్రస్తుతం బయట మార్కెట్ ధర పెరగడంతో వ్యాపారులకే విక్రయించినా డబ్బు ఇచ్చేవారని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించి, ఎదురు చూడాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రస్తుతం వర్షాలు ముందుస్తుగా కురుస్తుండడంతో ఖరీఫ్ పెట్టుబడులకు రబీ ధాన్యం డబ్బులు అవసరం అని అన్నదాతలు అంటున్నారు. 45 రోజులు దాటినా ధాన్యం డబ్బులు రాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు ఉన్నారు.

1,268 మెట్రిక్ టన్నుల కొనుగోలు

మండలంలోని ఉద్దేహాళ్, శ్రీధరఘట్ట సొసైటీ కేంద్రాల్లో 120 మంది రైతుల నుంచి రూ.2.96 కోట్ల విలువైన 1,268 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. 45 రోజులు దాటినా చెల్లింపుల విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు.



ధాన్యం బస్తాల లారీ (ఫైల్)

నెల రోజులైనా డబ్బు రాలేదు



ఉద్ధేహాళ్‌లోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో 500 క్వింటాళ్ల ధాన్యం విక్రయించి, నెల రోజులు దాటింది. 48 గంటల్లో నగదు ఖాతాలో జమ చేస్తామని అధికారులు చెప్పారు. ఇప్పటివరకు డబ్బులు అకౌంట్లో పడలేదు. ఖాతాలో ఎప్పుడు పడతాయా అని ఫోన్‌లో మెసేజ్‌లు చూస్తున్నా. ఏటీఎంలో బ్యాలెన్స్ చెక్ చేసుకుంటున్నా. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారుల చుట్టూ తిరుగుతున్నా.. వారు సరైన సమాధానం చెప్పడం లేదు. **- సువర్ణకుమారి, రైతు, గొడసలపల్లి**

వడ్డీలు పెరిగిపోతున్నాయి



పంట పెట్టుబడుల కోసం ప్రైవేటు వ్యక్తుల వద్ద వడ్డీకి అప్పులు తీసుకున్నా. వారి నుంచి ఒత్తిళ్లు వస్తున్నాయి. ధాన్యం విక్రయించినా.. డబ్బు పడలేదు. అధికారులు సరైన సమాధానం చెప్పడం లేదు. ఏం చేయాలో అర్థం కావట్లేదు.

- రామాంజనేయులు, రైతు, ఉద్ధేహాళ్

రైల్వే డబ్లింగ్ పనుల ఆమోదంపై కాలవ హర్షం

రాయదుర్గం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): బళ్లారి - చిక్కజాజూరు మధ్య రైల్వే లైన్ డబ్లింగ్ పనులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. రూ. 3,340 కోట్ల పనులకు ఆమోదముద్ర వేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్విన్‌వైష్ణవ్, సహాయమంత్రి సోమన్నకు కృతజ్ఞతలు తెలిపారు. బళ్లారి నుంచి ఓబుళాపురం, సోమలాపురం, రాయదుర్గం, మొలకాల్మూరు, చెళ్లకెరె, బాలేనహళ్లి మీదుగా చిక్కజాజూరు వరకు దాదాపు 185 కి.మీ.కు పైగా విస్తరణ ఉంటుందన్నారు. డబ్లింగ్ పనులు పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగై రాయదుర్గం టెక్స్‌టైల్స్ రంగం అభివృద్ధి చెందుతుందన్నారు.

ఐటీఐ విద్యార్థులకు జాబ్‌మేళా

అనంతపురం సెంట్రల్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఐటీఐ పాస్ అయిన, చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ బాలుర ఐటీఐ ప్రిన్సిపాల్ రాయపురెడ్డి శుక్రవారం తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్నవారు ఈ నెల 17న కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలకు బయోడేటా, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, పదో తరగతి, ఐటీఐ మార్కుల మెమోలతో హాజరుకావాలని సూచించారు.

బెల్లంపల్లి స్టేషన్‌లో రైళ్ల స్టాపింగ్ రద్దు

గుంతకల్లు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): గుంతకల్లు మీదుగా వెళ్లే పలు రైళ్లకు తెలంగాణలోని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో స్టాపింగ్ రద్దుచేసినట్లు రైల్వే అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌లోని బాలార్షా-ఖాజీపేట్ సెక్షన్‌లోని బెల్లంపల్లి యార్డులో జరగనున్న ప్రీ నాన్ ఇంటర్లాకింగ్, నాన్ ఇంటర్లాకింగ్ పనుల కారణంగా వివిధ తేదీల్లో పలు రైళ్లకు ఆ స్టేషన్‌లో స్టాపింగ్‌ను తొలగించినట్లు తెలియజేశారు. హుబ్లీ-బనారస్ (నం. 07323) రైలును ఈ నెల 14, దీని తిరుగు ప్రయాణపు రైలు (నం .07324)ను ఈనెల 17, 24 తేదీల్లో, గోరఖ్‌పూర్-యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ (నం. 12591) రైలును 21వ తేదీన, జైపూర్-మైసూర్ ఎక్స్‌ప్రెస్ (నం. 12976) రైలును 23, 25 తేదీల్లోనూ బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో నిలపడం లేదని మిగతా తేదీల్లో యథాతథంగా స్టాపింగ్ కొనసాగుతుందని తెలిపారు.

అదృష్టం ఎవరికో..?

- వజ్రాల కోసం అన్వేషణ
- గురువారం దొరికిన వజ్రం ?
- సందడిగా మారిన వజ్రకరూరు పరిసరాలు

ఉరవకొండ/గుంతకల్లు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): తొలికరి చినుకులు తాకిన నేల పరిమళాలు వెదజల్లుతూ ఆహ్లాదాన్ని పంచుతుంది. కానీ వజ్రకరూరు ప్రాంతం మాత్రం సువాసనలతో పాటు తన పొత్తిళ్లలో దాగిన మేలిమి వజ్రాలను అందిస్తోంది. ప్రతి ఏటా తొలకరి మొదలైతే చాలు ఈ ప్రాంతం వజ్రాల అన్వేషకులతో సందడిగా మారుతుంది. ఈ నేపథ్యంలో గురువారం ఓ వ్యక్తికి దాదాపు సుమారు 30 గ్రాముల బరువుండే వజ్రం దొరికిందంటూ సమాచారం దావానలంలా వ్యాపించింది. ఇంకేముంది శుక్రవారం ఉదయానికల్లా ఆటోలు, బైక్‌లపై చుట్టుపక్కల గ్రామాలు, పట్టణాల వారేకాదు దూర ప్రాంతాల నుంచి సైతం అన్వేషకులు వాలిపోయారు. స్థానిక ప్రజలతో పాటు బద్వేలు, గార్లదిన్నె, ఉరవకొండ, అనంతపురం, ప్రకాశం జిల్లా దొనకొండ, కర్ణాటక ప్రాంతాల నుంచి ప్రజలు తెల్లవారుజామునే టిఫిన్, భోజన కారియర్‌లతో వజ్రకరూరుకు చేరుకుంటున్నారు. వజ్రకరూరు శివారులోని పొలాల్లో మహిళలు, పురుషులు, వృద్ధులు, చిన్న పిల్లలు సైతం మెరుపు రాళ్ల కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకూ అన్వేషణ సాగిస్తున్నారు. వజ్రకరూరులో వర్షాలు కురిసిన సమయంలో వజ్రాలు లభ్యం కావడం సర్వసాధారణం. అనేక మందికి గతంలో విలువైన వజ్రాలు లభించి ఉండటంతో ఒక్క వజ్రం లభిస్తే చాలు మన జీవితాలు మారిపోతాయన్న ఆశతో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రజలు ఆటోలు, కార్లలో వచ్చి వజ్రాల కోసం అన్వేషిస్తున్నారు. కొద్దిగా మెరుస్తూ వజ్రంలాగా కనిపించిన ప్రతి రాయిని సేకరిస్తున్నారు. కొందరు రోజుల తరబడి స్థానికంగా ఉంటూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇక్కడ రూ.లక్ష మొదలుకొని రూ20లక్షల విలువ చేసే వజ్రాలు లభిస్తున్నట్లు సమాచారం.



వజ్రాల కోసం అన్వేషిస్తున్న ప్రజలు, సేకరించిన రాళ్లను చూసుకుంటున్న మహిళలు


వజ్రం దొరికింది..!

గురువారం భారీ వర్షం కురియడంతో వజ్రాల కోసం వెతికే జనం గుంపులుగుంపులుగా వజ్రకరూరుకు వచ్చారు. ఒక వ్యక్తి బొటనవేలు గోరంత వెడల్పు ఉన్న వజ్రం దొరికిందని, పక్కవారు చూడటంతో అతడు తన పేరు, ఊరు ఎవరికీ తెలపకుండా వెళ్లిపోయాడంటూ శుక్రవారం అక్కడున్న అన్వేషకులు తెలిపారు. వజ్రం దొరికిన వ్యక్తి గురువారమే కర్నూలు జిల్లా పెరవలిలో అమ్మాడని, వజ్రాల వ్యాపారి ఎక్కడ దొరికిందని అడగ్గా వజ్రకరూరులోని పొలం పేరు తెలపడంతో ఆ వ్యాపారి తన పరిధిలో ఉన్న అన్వేషకులకు సమాచారమిచ్చి పంపినట్లు తెలిసింది. కర్నూలు జిల్లా నుంచే కాదు తిరుపతికి చెందిన వారు సైతం వజ్రకరూరుకు చేరుకుని పొలాల్లో వెతుకులాడటం కనిపించింది. గుంతకల్లు చెందిన సుంకన్న, తిరుపతికి చెందిన వెంకటేశులుతోపాటు మరికొందరు అన్వేషకులు గురువారం వజ్రం దొరికినట్టు రూఢీగా తెలిపారు.



వజ్రాలు వెతికేందుకు వచ్చిన వారి వాహనాలు

ఆశతో వచ్చాం: ఈశ్వరమ్మ, అనంతపురం



వర్షాలు కురిసిన సమయంలో వజ్రాలు దొరుకుతాయన్న ఆశతో అనంతపురం నుంచి వచ్చాం. రెండ్రోజుల నుంచి వెతుకుతున్నా దొరకలేదు. తెల్లటి రాళ్ల వంటివి దొరికాయి. వాటిని గుర్తించడం కష్టంగా ఉండటంతో వెళ్లి పోతున్నాం.

అనంతపురం నుంచి వచ్చా



వజ్రాలు దొరుకుతాయని చెప్పడంతో అనంతపురం నుంచి రెండ్రోజుల కిందట ఇక్కడకు వచ్చాం. రెండ్రోజులుగా ఇక్కడే ఉన్నాం. తెల్లగా మెరిసేటి రాళ్లు మాత్రమే దొరికాయి. వజ్రం దొరకాలంటే అదృష్టం కూడా ఉండాలి. **- హనుమక్క, అనంతపురం**

తప్పిన పట్టు..!

భారీగా తగ్గిన మల్బరీ సాగు విస్తీర్ణం

నీరు, ప్రోత్సాహకాల కొరతతో కనుమరుగు



చెరువువాండ్లపల్లిలో సాగుచేసిన మల్బరీ

నల్లమాడ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలో మల్బరీ సాగు విస్తీర్ణం తగ్గిపోతోంది. గతంలో 18వందల ఎకరాల్లో ఉన్న సాగు ప్రస్తుతం వంద ఎకరాల్లో కూడా కనిపించడం లేదు. గిట్టుబాటు ధరలు, ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడం, ప్రకృతి విపత్తుల వల్ల నష్టాలు రావడంతో రైతులు మల్బరీ సాగును మానేశారు. మండలంలోని కుటాపల్లి గ్రామం లో 90శాతం మంది రైతులు పట్టు పురుగుల పెంపకం చేసేవారు. ఆ గ్రామంలోనే దాదాపు 30వేల నుంచి 40వేల మట్టి కొనుగోలు చేసేవారు. కర్ణాటక రాష్ట్రంలోని సిడ్లఘట్ట, చెదలపురం, ములబాగల్, రామ్‌నగర్, తమిళనాడులోని చెన్నపట్నం వెళ్లి మట్టిని తెచ్చుకుని పట్టుపురుగుల పెంచేవారు. అక్కడ నుంచి తెచ్చిన మట్టితో నాణ్యమైన దిగుబడులు వచ్చేవి. దీంతో సీబీ రకం వంద మట్టిని రూ. 8వేలు, బైవోల్టిన్ రకం రూ. 6వేలు వెచ్చించి తెచ్చుకునేవారు. దిగుబడి బాగా వస్తే సీబీ రకం వంద మట్టికి 90 కిలోలకు పైబడి, బైవోల్టిన్ రకం 80 కిలోలకు పైబడి పట్టుగూళ్లు ఉత్పత్తి అయ్యేవి. నాణ్యమైన గూళ్లకు మంచి ధర లభించేది. సీబీ రకానికి కిలో రూ.300 పైబడి, బైవోల్టిన్ రకానికి రూ. 600పైబడి ధర లభించేది. రాష్ట్ర ప్రభుత్వం కూడా రకాన్ని బట్టి కిలోకు ఇంత చెప్పున ప్రోత్సాహకం అందించేది. అయితే రైతులు మంచి ధర వస్తుండటంతో కర్ణాటకలో విక్రయించేవారు. ఇలా గ్రామానికి ప్రతి నెలా రూ.50లక్షల దాకా ఆదాయం వచ్చేది.

గతించిన వైభవం

ప్రస్తుతం కుటాపల్లి గ్రామంలో మల్బరీ సాగు చేసే రైతులే కరువయ్యారు. బోరుబావుల్లో భూగర్భ జలాలు అడుగంటి పోవడం, దిగుబడులు ఆశించిన స్థాయిలో రాకపోవడంతో గ్రామంలో ఐదేళ్ల నుంచి మల్బరీ పెంపకం పూర్తిగా కనుమరుగైంది. అలాగే వైసీపీ పాలనలో మల్బరీ రైతులకు ప్రోత్సాహకాలు కూడా కరువయ్యాయి. దీంతో రైతులు మల్బరీ సాగుకు స్వస్తి చెప్పారు. ప్రస్తుతం ఏ కొద్దిమంది రైతులు తప్ప ఎవరూ సాగు చేయడంలేదు. మండలంలోని పులగంపల్లి, ఎర్రచెరువుపల్లి, దొన్నికోట, చెరువువాండ్లపల్లి, వంకరకుంట, వేళ్లమద్ది గ్రామాల్లో అరకొరగా మల్బరీ సాగు చేస్తున్నారు.



రేషం పురుగులు మేపుతున్న దృశ్యం

గ్రామంలో మల్బరీ కనుమరుగు



మాగ్రామంలో గతంలో 30వేల నుంచి 40వేల మట్టిని మేపేవారు. భూగర్భజలాలు తగ్గిపోయి, నీరు అరకొరగా రావడంలో మల్బరీసాగుకు స్వస్తి చెప్పి, ఇతర పంటలు సాగుచేసుకుంటున్నాం. గ్రామంలో ప్రతి రైతు మల్బరీ సాగుచేసేవాడు. మంచి ఆదాయం వస్తుండేది. ప్రస్తుతం నీరు లేకపోవడం, ప్రభుత్వం నుంచి రాయితీలు రాకపోవడంతో గ్రామంలో మల్బరీ సాగు కనుమరుగైంది. ప్రభుత్వం రాయితీలు అందిస్తే సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది.

- గన్‌రెడ్డి, రైతు, కుటాలపల్లి

ప్రోత్సాహకం ఇవ్వాలి



నేను రెండు ఎకరాల్లో మల్బరీ సాగు చేశా. మంచి దిగుబడులు వస్తున్నాయి. పండించిన పట్టుగూళ్లకు కిలోకు ప్రభుత్వం రూ.50లు ఇన్సెంటివ్ ఇచ్చేది. గత ఆరేళ్ల నుంచి అది ఇవ్వడం లేదు. ప్రస్తుత ప్రభుత్వమైనా రైతులకు ఇన్సెంటివ్ ఇస్తే మరి కొంతమంది రైతులు మల్బరీ సాగుకు మొగ్గు చూపుతారు.

- ప్రభాకర్‌రెడ్డి, రైతు, పులగంపల్లి

నేడు దివ్యాంగుల రాష్ట్రస్థాయి యోగా వేడుకలు: కలెక్టర్



అనంతపురం టౌన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలో దివ్యాంగుల రాష్ట్రస్థాయి యోగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు కలెక్టరు వినోద్‌కుమార్ శుక్రవారం తెలిపారు. తన క్యాంపు కార్యాలయం నుంచి ఆయన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా వేడుకలను పోలీస్ పరేడ్ గ్రౌండులో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనేలా దివ్యాంగులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ శనివారం ఉదయం 6-30గంటలకు పోలీస్ పరేడ్ మైదానానికి చేరుకోవాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రొటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులను ఈ వేడుకలకు ఆహ్వానించాలని సూచించారు. మైదానంలో ఎల్ఈడీ స్ర్కీన్స్, మొబైల్ టాయ్‌లెట్స్, మైకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమానికి హాజరవుతున్న వారికి అల్పాహారం, తాగునీటిని తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. మెడికల్ క్యాంపులు, 108 వాహనాలు అందుబాటులో ఉండాలని అన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. సమీక్షలో జేసీ శివనారాయణ శర్మ, డీఆర్వో మలోల, వికలాంగుల సంక్షేమశాఖ ఏడీ వినోద్, డీఎంహెచ్ఓ డాక్టరు ఈబీదేవి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రైతు ఆత్మహత్య


జటింగప్ప (ఫైల్)

కళ్యాణదుర్గం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పాపంపల్లికి చెందిన రైతు జటింగప్ప(55) అప్పుల బాధతో శుక్రవారం తన తోటలోని చింతచెట్టుకు ఉరివేసుకున్నాడు. జటింగప్ప తన రెండు ఎకరాల పొలంలో టమోటా, వేరుశనగ సాగు చేసేవాడు. పంట సరిగా పండక నష్టపోయాడు. అప్పులు రూ.10 లక్షలు పేరుకుపోయాయి. తీర్చేమార్గం లేక ఆత్మహత్య చేసుకున్నాడు. కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రైతుకు ఇద్దరు భార్యలు, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని రూరల్ పోలీసులు తెలిపారు.

పోక్సో కేసు నమోదు

సోమందేపల్లి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఓ బాలికకు మాయమాటలు చెప్పి మూడు రోజుల క్రితం తీసుకువెళ్లిన యువకుడిపై తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేశామని సీఐ రాఘవన్ తెలిపారు. నిందుతుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు.

మయూర ముటిపెం..!




కళాశాల డోమ్‌పై కూర్చున్న నెమలిని సెల్‌ఫోన్‌లో చిత్రీకరిస్తున్న నగర ప్రజలు

అడవిని వదిలి
అంబర వీధిన వచ్చి
ఆలయ శిఖరంపై
కూర్చున్న ఓ మయూరమా..!
ఆహారం కోసమా..
ఆనందం కోసమా లేక
అక్షరవనంలో
అ..ఆలు నేర్చుకోవడానికా
దేని కోసం వచ్చావ్..?
వన్నెలద్దిన నీ మేని రూపం
చూచిన కన్నులకు విందు
అందుకే మూడో కన్నుతో
బంధిస్తున్నాం కాస్త ఉండు..!

అనంతపురం నగరంలోని ట్రిబుల్ ఎస్ కళాశాలపై ఓ నెమలి సందడి చేసింది. ఆకాశం మబ్బులు పట్టి, చిరు జల్లులు కురుస్తుండగా ఆహ్లాదకరమైన వాతావరణానికి మురిసిపోయింది. కళాశాల శిఖరంపై చేరి చూపరులకు ఆనందం కలిగించింది. మయూరాన్ని చూసిన నగర ప్రజలు కొందరు తమ సెల్‌ఫోన్‌లలో ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. వాహనాలను ఆపి మరీ ఆసక్తిగా తిలకించారు.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి, అనంతపురం

ఏమిటిది మాస్టారూ..!

- బదిలీలు.. ఉద్యోగోన్నతికి దొడ్డిదారి
- లేని రోగాలు ఉన్నట్లు ధ్రువపత్రాలు
- ప్రిఫరెన్షియల్ కేటగిరీలో అక్రమార్కులు
- మునుపెన్నడూ లేనన్ని జబ్బుల దరఖాస్తులు
- ముక్కున వేలేసుకుంటున్న సహోపాధ్యాయులు


బదిలీల కౌన్సెలింగ్‌కు హాజరైన ఉపాధ్యాయులు

అనంతపురం విద్య, జూన్ 13(ఆంధ్రజ్యోతి): 'సమర్థులైన ఉపాధ్యాయులు ప్రపంచాన్ని తరగతి గదిలోకి తెస్తారు..' అని గురువుల గొప్పదనాన్ని వర్ణించారు పెద్దలు. ఉపాధ్యాయులు అంటేనే సమర్థులు. శిలలాంటి బాలలను శిల్పాలుగా ఆవిష్కరించే, ప్రాణ ప్రతిష్ఠ చేసే అపర బ్రహ్మలు. ఒకప్పుడు ఊరికి పెద్ద దిక్కు వారే..! ఊరి జనానికి ఏ సమస్య వచ్చినా అయ్యవారిని కలిసి పరిష్కారం అడిగేవారు. అంతటి గౌరవం గురుదేవులకు దక్కేది. అంతటి అత్యున్నత స్థానంలో ఉండే గురువుల్లో కొందరు స్వార్థం కోసం విలువలకు తిలోదకాలు ఇస్తుండటం ఇప్పటి విషాదం. చాలా చిన్న చిన్న అంశాలకే కొందరు అడ్డదారులు తొక్కుతున్నారు. అందులో ఒకటి.. బదిలీలు. కోరుకున్న చోటుకు వెళ్లేందుకు, సొంతూరికి దగ్గరగా ఉండేందుకు, సిటీలో సౌకర్యవంతమైన జీవితం అనుభవించేందుకు.. ఇలా ఏదో ఒకదానికోసం పైరవీలు చేసుకుంటున్నారు. డబ్బులు ఖర్చు చేస్తున్నారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులను ఆశ్రయిస్తున్నారు. ఇంతకు మించి.. తమకు ఆరోగ్యం బాగాలేదని నకిలీ ధ్రువపత్రాలను సమర్పిస్తున్నారు. ఇలా చేసేవారు కొంతమందే అయినా, ప్రభావం చాలామందిపై పడుతోంది. పద్ధతిగా వ్యవహరించే వారు తీవ్రంగా నష్టపోతున్నారు. నిబంధనలు పాటించేవారు తమ హక్కులను కాపాడుకునేందుకు ఉన్నతాధికారుల వద్దకు.. చివరకు కోర్టులకు కూడా వెళ్లాల్సి వస్తోంది.

అయాచిత లబ్ధి కోసం..

జబ్బులు ఉంటే గతంలో దాచిపెట్టేవారు. ఇప్పటికీ చాలామంది తమకు దీర్ఘకాలిక వ్యాధి ఏదైనా ఉంటే.. బయటకు చెప్పుకోరు. కానీ కొందరు ఉపాధ్యాయులు లేని జబ్బులు తమకు ఉన్నట్లు ధ్రువపత్రాలు తెచ్చి మరీ ఇస్తున్నారు. తాజాగా జరుగుతున్న ఎస్‌జీటీ బదిలీల్లో, ఇటీవలే పూర్తి అయిన స్కూల్ అసిస్టెంట్లు, హెచ్‌ఎంల బదిలీల్లో ఇలాంటి అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. వీటిపై కొందరు ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. ఉపాధ్యాయ బదిలీల్లో, ప్రమోషన్లలో లబ్ధికోసం కొందరు నకిలీ పీహెచ్ సర్టిఫికెట్లు సమర్పించారు. దొడ్డిదారిలో అడ్డగోలుగా పీహెచ్ పాయింట్లు పొంది, మంచి స్థానాలు పొందాలని చూస్తున్నారు. ఇప్పటికే కొందరు హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు పొందగా... ఎస్‌జీటీల్లో భారీగా లబ్ధి పొందేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9,792 మంది టీచర్లు బదిలీలకు దరఖాస్తు చేశారు. ఇందులో ప్రిఫరెన్షియల్ కేటగిరీలో 417 మంది ఉన్నారు. స్పౌజ్ పాయింట్ల కింద మరో 433 మంది దరఖాస్తు చేశారు. అడ్డగోలు పీహెచ్ సర్టిఫికెట్లతో ఇప్పటికే కొందరు లబ్ధి పొందారు. కట్టడి చేయాల్సిన విద్యాశాఖ ఉన్నతాధికారులు విఫలమయ్యారు.

భారీగా దరఖాస్తులు

ఉపాధ్యాయుల్లో దివ్యాంగులు, వ్యాధిగ్రస్తులను ప్రిఫరెన్షియల్ కేటగిరీ కింద గుర్తించి బదిలీలు, ప్రమోషన్లలో ప్రాధాన్యం ఇస్తారు. వైకల్యం కొందరికి పుట్టుకతో, మరికొందరికి ప్రమాదాలు, వ్యాధులు తదితర సమస్యల కారణంగా మధ్యలో వస్తుంటుంది. ఈ కేటగిరీలో భారీగా దరఖాస్తులు వచ్చాయి. మునుపెన్నడూ లేనన్ని దరఖాస్తులు రావడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

కొత్తగా వచ్చిన జబ్బులెన్నో..

ప్రిఫరెన్షియల్ కేటగిరీలో లబ్ధికోసం కొందరు టీచర్లు కొత్త జబ్బులను కొని తెచ్చుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. లేని రోగాలను ఉన్నట్లు సర్టిఫికెట్లు తెచ్చి సమర్పించారని అంటున్నారు. లేని జబ్బులు ఉన్నట్లు చూపించిన జాబితాలో 'వినికిడి లోపం' ప్రధానమైనదని కొందరు ఉపాధ్యాయులు అంటున్నారు. ఈ జబ్బు ఉన్నట్లు కొందరు బాగా ఖర్చు చేసి మరీ సర్టిఫికెట్లు పొందారని సమాచారం. డాక్టర్లు ఇచ్చిన ఉత్తుత్తి జబ్బు సర్టిఫికెట్లకు జిల్లా విద్యాశాఖాధికారులు గేట్లు తెరిచారు. ఇదే అదనుగా కొందరు ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు నకిలీ వ్యాధులకు ధ్రువపత్రాలు సమర్పించి బదిలీలు, ప్రమోషన్లతో ఇప్పటికే లబ్ధిపొందారు. నిత్యం తమతో తిరుగుతూ, కలివిడిగా మాట్లాడుతున్నవారికి ఉన్నఫలంగా వినికిడిలోపం ఉన్నట్లు సర్టిఫికెట్‌లు ఇవ్వడం ఏమిటని వైద్యులపై విమర్శలు గుప్పిస్తున్నారు. మరికొందరు కంటి చూపు తగ్గినట్లుగా, సర్జరీలు చేయించినట్లుగా సర్టిఫికెట్లు తెచ్చుకోవడం చూసి తోటి టీచర్లు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇవన్నీ బదిలీల్లో దగ్గరి స్థానాలు పొందేందుకు, ప్రమోషన్ల కోసమే అని నిట్టూరుస్తున్నారు. ఇలా దొడ్డిదారిలో లబ్ధి పొందేవారితో తమకు నష్టం జరుగుతోందని అర్హులు అంటున్నారు.

ఇదే నిదర్శనం..

ప్రిఫరెన్షియల్ కేటగిరీని కొందరు టీచర్లు, జిల్లా విద్యాశాఖాధికారులు దుర్వినియోగం చేశారని డీఈఓ ప్రసాద్‌బాబుకు బాధిత టీచర్లు రామతులశమ్మ, వెంకట శ్రీనివాసులు, రమేష్ తదితరులు బుధవారం ఫిర్యాదు చేశారు. అనంతపురం కేఎస్ఆర్ బాలికల హైస్కూల్‌లో ఆరు స్కూల్ అసిస్టెంట్లు ఇంగ్లిష్ పోస్టులు ఉన్నాయని, వీటిలో ప్రిఫరెన్షియల్ కేటగిరీ కింద 3 మాత్రమే భర్తీ కావాల్సి ఉందని అన్నారు. కానీ డీఈఓ కార్యాలయంలో పనిచేసే కొంత మంది సిబ్బంది నిర్వాకం వల్ల జీవోకు విరుద్ధంగా ఐదు పోస్టులను ప్రిఫరెన్షియల్ కింద భర్తీ చేశారని అన్నారు. దీని వల్ల సీనియారిటీ జాబితాలో మిగిలిన టీచర్లకు చాలా నష్టం జరుగుతుందని వాపోయారు. అక్రమాలకు పాల్పడిన టీచర్ల పేర్లతో మరీ ఫిర్యాదు చేయడం చర్చనీయాంశమైంది.


డీఈఓకు ఫిర్యాదు చేస్తున్న టీచర్లు

వెరిఫికేషన్‌కు వెళ్లని వారూ..

ప్రిఫరెన్షియల్ కేటగిరీ, స్పెషల్ పాయింట్లు పొందాలనుకునే టీచర్లకు ఏప్రిల్ 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా

ప్రిఫరెన్షియల్ విభాగంలో అన్ని కేటగిరీ టీచర్ల నుంచి 417 దరఖాస్తులు వచ్చాయి. ఆ వివరాలు ఇవి..

కేటగిరీ	దరఖాస్తు చేసిన టీచర్లు
స్కూల్ అసిస్టెంట్లు (తెలుగు)	41 మంది
గ్రేడ్ -2 హెచ్‌ఎంలు	6 మంది
ప్రైమరీ హెచ్‌ఎంలు	6 మంది
ఎల్పీటీలు(తెలుగు, ఉర్దూ, పీఈటీ)	10మంది
ఎస్ఏ(స్పెషల్ ఎడ్యుకేషన్)	ముగ్గురు
ఎస్ఏ- బయాలజీ	32మంది
ఎస్ఏ- ఇంగ్లీష్	29మంది
ఎస్ఏ- హిందీ	29 మంది
ఎస్ఏ- గణితం	32మంది
ఎస్ఏ- పీడీ	6 మంది
ఎస్ఏ - ఫిజికల్ సైన్స్	19 మంది
ఎస్ఏ-సోషల్	19 మంది
ఎస్ఏ-ఉర్దూ	ఒకరు
ఎస్‌జీటీలు	184 మంది

పీహెచ్ సర్టిఫికెట్లు ప్రభుత్వ, జడ్పీ, మండల పరిషత్, మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ స్కూళ్లలో పనిచేసే టీచర్లు, హెచ్‌ఎంలు పునఃపరీక్షలు చేయించుకుని, కొత్తగా సర్టిఫికెట్లు ఇచ్చారు. వాటినే బదిలీలు, ప్రమోషన్లతో వాడుకోవాలి. అయితే కొందరు ప్రత్యేక మెడికల్ క్యాంపులకు వెళ్లని వారు పాత సర్టిఫికెట్లు పెట్టి ప్రిఫరెన్షియల్ కేటగిరీలో లబ్ధిపొందారని సమాచారం. సదరం సర్టిఫికెట్లు, నకిలీవి చూపించి లబ్ధిపొందారన్న విమర్శలు బలంగా ఉన్నాయి.

- 2013లో ఓ టీచర్ అక్రమంగా స్పౌజ్ పెట్టి సస్పెండ్ అయ్యారు. అదే టీచర్ తాజాగా పీహెచ్ సర్టిఫికెట్ పెట్టి ప్రమోషన్ పొందారని ఉపాధ్యాయుల్లో చర్చ నడుస్తోంది. నార్పల మండలం నుంచి మరో టీచర్ సర్జరీ చేయించుకున్నానని ప్రిఫరెన్షియల్ కేటగిరీలో పాతూరులోని ఓ స్కూల్‌కు బదిలీపై వచ్చినట్లు సమాచారం.

మద్యం షాపులకు రీ నోటిఫికేషన్

అనంతపురం అర్బన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఐదు మద్యం షాపులకు అనంతపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామమోహన్‌రెడ్డి శుక్రవారం రీ నోటిఫికేషన్ ఇచ్చారు. తాడిపత్రిలో 3, కళ్యాణదుర్గం, పెద్దవడుగూరులో ఒక్కొక్క దుకాణానికి దరఖాస్తులు ఆహ్వానించారు. జిల్లాలోని ఏ ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లోనైనా, ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లోనైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 19వతేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు లు స్వీకరిస్తామని ఈఎస్ తెలిపారు. 21న జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో లాటరీ తీస్తామని తెలిపారు. దరఖాస్తుదారులు రూ.2 లక్షలు నాన్ రీఫండబుల్ రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

నాలుగో రోజూ కొనసాగిన కౌన్సెలింగ్

అనంతపురం విద్య, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ 4వ రోజూ కొనసాగింది. సీరియల్ నంబర్ 1001 నుంచి 1400 వరకూ టీచర్లను శుక్రవారం మధ్యాహ్నం 11 గంటల నుంచి కౌన్సెలింగ్‌కు పిలిచారు. భాషా పండితులు మధ్యాహ్నం స్టేజ్‌పై నిరసన తెలిపారు. దీంతో కౌన్సెలింగ్ కొంత సేపు వాయిదా పడింది. రాత్రి 9 గంటల సమయంలో ఓ కానిస్టేబుల్ తన భార్యకు కోరుకున్న స్థానాన్ని ఇవ్వాలని అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఇతర ఉపాధ్యాయుల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో సర్దుకున్నారు. కౌన్సెలింగ్ రాత్రి వరకూ కొనసాగింది.

ఈ-పోస్ ద్వారా ఎరువులను పంపిణీ చేయాలి

అనంతపురం అర్బన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): రైతులకు ఈ-పోస్ ద్వారానే ఎరువులను పంపిణీ చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ సూచించారు. తన కార్యాలయంలో ఈ-పోస్ పంపిణీపై అవగాహన కల్పించారు. నిబంధనల మేరకు ఎరువులను విక్రయించాలని, ఎమ్మార్పీ కంటే అధికంగా ఎక్కడైనా వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం డీలర్లకు ఈ-పోస్ ఆధార్ బయోమెట్రిక్ మిషన్లను అందజేశారు. టెక్నికల్ ఏఓలు బాలూనాయక్, వంశీకృష్ణ, కంపెనీ ప్రతినిధులు, డీలర్లు పాల్గొన్నారు.

చీనీ టన్ను రూ.34వేలు

అనంతపురంరూరల్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.34వేలు ధర పలికినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి గోవిందు తెలిపారు. అలాగే కనిష్ఠంగా రూ.5వేలు, సరాసరి రూ.18వేలతో అమ్ముడుపోయాయన్నారు. మార్కెట్‌కు మొత్తంగా 399 టన్నుల చీనీకాయలు వచ్చినట్లు పేర్కొన్నారు.

హో.. ష్నన్లు..!

- ఖాళీ చూపకుండానే బదిలీ ఆప్షన్లు
- బెంబేలెత్తుతున్న స్టాఫ్ నర్సులు



అనంతపురం టౌన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): స్టాఫ్ నర్సుల బదిలీ ప్రక్రియలో గందరగోళం కనిపిస్తోంది. ఐదేళ్లు ఒకే చోట పనిచేసిన హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులను తప్పనిసరిగా బదిలీ చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఆదేశించారు. జిల్లా సర్వజన ఆస్పత్రి, సూపర్ స్పెషాలిటీ, వైద్య విధాన పరిషత్ పరిధిలోని సీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రులు, జిల్లా వైద్యశాఖ పరిధిలోని పీహెచ్‌సీలలో పనిచేస్తున్న నర్సులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు. దీంతో ఆయా శాఖల ఉన్నతాధికారులు ఐదేళ్ల సర్వీస్ పూర్తి అయినవారిని గుర్తించి, దరఖాస్తులు, స్థానాల ఆప్షన్లు తీసుకున్నారు. వాటిని ఉన్నతాధికారులకు పంపించారు. బదిలీల ప్రక్రియ నేపథ్యంలో కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం ఉమ్మడి జిల్లాలలో ఐదేళ్ల సర్వీస్ పూర్తి చేసుకుని, తప్పనిసరిగా బదిలీ కావాల్సినవారి జాబితాను ముందుగా ప్రకటించాలి. ఆ తర్వాత జాబితాలోని నర్సుల నుంచి ఆప్షన్లు తీసుకోవాలి. కానీ ఖాళీలు తెలియపరచకనే ఆప్షన్‌లు కోరడంతో దిక్కుతోచక ఏదో ఒక ఉమ్మడి జిల్లా పేరు రాసి పంపారు. అధికారికంగా ఇప్పటికీ క్లియర్ వేకెన్సీలను ప్రకటించలేదు. సర్వీస్ సీనియారిటీ ఆధారంగా ఆప్షన్ పెట్టుకున్న స్థానాలను ఆన్‌లైన్‌లోనే కేటాయిస్తామని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొత్తం కలిపి ఒకే ఖాళీ ఉన్నట్లు చూపించారు. ఉమ్మడి అనంతపురం జిల్లావారు ఎక్కువగా కర్నూలు జిల్లానే ఆప్షన్‌గా ఇచ్చారు. దీంతో ఒక్కరు పోనూ మిగిలిన వారి పరిస్థితి ఏమిటన్నది తెలియక ఆందోళన చెందుతున్నారు. ఇలా చేస్తే మకు అన్యాయం జరుగుతుందని, క్లియర్ వేకేన్సీ చూపిన తరువాత ఆప్షన్‌లు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వ నర్సుల సంఘం అధ్యక్షురాలు పద్మావతి, ప్రధన కార్యదర్శి లత డిమాండ్ చేశారు.

గుత్తి రైల్వే డీజిల్ షెడ్ తనిఖీ


డీజిల్ షెడ్‌లో పలు విభాగాలను తనిఖీ చేస్తున్న ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్

గుత్తి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): గుత్తి రైల్వే ఎలక్ట్రికల్ డీజిల్ షెడ్‌ను శుక్రవారం సికింద్రబాదుకు చెందిన ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ బ్రిడ్జ్ మోహన్ మీనా ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీజిల్ షెడ్‌లోని పలు విభాగాలను ఆయన పరిశీలించారు. సూపర్‌వైజర్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం సిమ్యులేటర్ టెస్ట్‌ను ప్రారంబించారు. డీజిల్ షెడ్‌లో మొక్కలు నాటారు. సిమ్యులేటర్ టెస్ట్‌కు, ఎయిర్ బ్రేక్ సెక్షన్‌కు రూ. 10వేలు క్యాష్ అవార్డును ఇచ్చారు. షెడ్‌కు రూ. 25వేలు క్యాష్ అవార్డును ప్రకటించారు. ఈసీఎం సెక్షన్ రూ. 10వేలు క్యాష్ అవార్డు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డీఎంఈ ప్రమోద్, ఏడీఎంఈ అశోక్‌గౌడ, నాయకులు చంద్ర, సుంకన్న, మెకానికల్ సెక్షన్ ఇంజనీర్ మనోజ్, ఎలక్ట్రికల్ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ గోవిందరాజులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

అప్పర్ పెన్నార్ పనులను ప్రారంభించండి

- జలవనరుల శాఖ మంత్రికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

అనంతపురం రూరల్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): అప్పర్ పెన్నార్ ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులను ప్రారంభించాలని జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆమె మంత్రితో సమావేశమయ్యారు. రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో ప్రధానంగా అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ (పేరూరు డ్యాం) పనులను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ మొదలు పెట్టాలని, గతంలో భూములిచ్చిన రైతులకు పరిహారం మంజూరు చేయాలని కోరారు. హంద్రీనీవా కాలువ పరిధిలో 1.10 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలన్న ప్రభుత్వం నిర్ణయం మేరకు డిస్ట్రిబ్యూటరీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకోసం రూ.17 కోట్లతో తయారు చేసిన అంచనాలకు అనుమతులు ఇవ్వాలని విన్నవించారు. పండమేరు వాగుపై రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి రూ.4.90 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు. గతేడాది భారీ వర్షాలకు తెగిపోయిన కనగానపల్లి సాగునీటి చెరువు మరమ్మతుకు నిధులు ఇవ్వాలని కోరారు. నడిమివంకకు రక్షణ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు గురించి చర్చించారు. అన్ని అంశాలపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే ఈ అంశాలు తన దృష్టికి వచ్చాయని, వెంటనే అధికారులకు ఆదేశాలిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కూడా చర్చించి పేరూరు ప్రాజెక్టు నీరందించే పనులు చేపడగామని హామీ ఇచ్చారని అన్నారు.


మంత్రి రామానాయుడితోభేటీ అయిన ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, నెల్లూరు జట్ల విజయం



శతకం బాదిన అభిషేక్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి

అనంతపురం క్లాక్‌టవర్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): సీనియర్ సౌత్‌జోన్ క్రికెట్ టోర్నీలో అనంతపురం, నెల్లూరు జట్లు విజయం సాధించాయి. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి సౌత్‌జోన్ సీనియర్ క్రికెట్ టోర్నమెంట్ మూడో రోజు శుక్రవారం స్థానిక అనంతపురం క్రికెట్ స్టేడియం(ఆర్డీటీ)లో కొనసాగాయి. మొదటి మ్యాచ్‌లో నెల్లూ రు, కడప జట్లు తలపడగా మొ దట బ్యాటింగ్ చేసిన కడప 36ఓవర్లలో 9వికెట్లు 221పరుగులు చేసింది. బ్యాటర్లు ధనుష్ 40, జయవర్ధన్ 35, వంశీకృష్ణ 31 పరుగులు చేశారు. అనంతరం బరిలోకి దిగిన నెల్లూరు 34.5 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. ఇందులో బ్యాటర్ రేవంత్ రెడ్డి 102 పరుగులు, అకినాష్‌రెడ్డి 41 పరుగులు, ఫర్హాద్‌ఖాద్రి 49 పరుగులు చేశారు. మరో మ్యాచ్‌లో అనంతపురం, చిత్తూరు జట్ల మధ్య జరగగా...మొదట బ్యాటింగ్ చేసిన చిత్తూరు జట్టు 20ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 185పరుగులు చేసింది. ఇందులో అభిషేక్ రెడ్డి 102 పరుగులు చేశాడు. అనంతరం బరిలోకి దిగిన అనంతపురం జట్టు 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసి విజయం సాధించింది. బ్యాటర్లు రోహిత్‌రోషన్ 37 పరుగులు, గిరినాథ్ రెడ్డి 44, రాజు కుళ్లాయప్ప 48 పరుగులు చేశారు. కార్యక్రమంలో జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి బీమలింగారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

వెంకటేశ్వరస్వామికి వెండికాసుల హారం



వెండిహారన్ని ఆలయకమిటీ చైర్మన్ జగదీశ్‌కు అందజేస్తున్న దాతలు

ధర్మవరం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామికి ఎస్‌ఎల్‌వీ మార్కెట్ వీధికి చెందిన దాతలు మేడ రవిచంద్రప్రసాద్, ఉషా దంపతులు వెండి కాసుల హారాన్ని సమర్పించారు. రూ.75వేలు విలువ చేసే వెండి కాసుల హారాన్ని వారు శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్‌కు ఆలయంలో అందజేశారు. అనంతరం ఆలయయ అర్చకులు రాజేశ్ దాతల పేరిట అర్చనలు, అభిషేకాలు చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ధర్మవరం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు ప్రాంతాలలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ నాగభూషణం శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కేశవ నగర్, సంజయ్‌నగర్, గుడిబావివీధి, నేసేపేట ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

మాస్టర్ ప్లాన్ రోడ్డులో రాళ్ల తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ధర్మవరం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తిక్కస్వామి నగర్ మాస్టర్ ప్లాన్ రోడ్డులో కబ్జాదారులు పాతిన రాళ్లను మున్సిపల్ అధికారులు శుక్రవారం తొలగించారు. మాస్టర్ ప్లాన్ రోడ్డునూ వదలని కబ్జాదారులు అన్న శీర్షికన గురువారం ఆంధ్రజ్యోతి పత్రికలో వార్త ప్రచురి తమైన విషయం విదితమే. దీనిపై స్పందించిన మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి అలివేలమ్మ సిబ్బందితో వెళ్లి తిక్కస్వామినగర్‌లో రస్తా స్థలాన్ని ఆక్రమించి పాతిన సర్వేరాళ్లను తొలగించారు. ఎవరైన మున్సిపాలిటీ పరిధిలో మాస్టర్ ప్లాన్ రోడ్డును ఆక్రమించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

ఏఓల బాధ్యతల స్వీకరణ

ముదిగుబ్బ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ముదిగుబ్బ మండల వ్యవసాయ అధికారిగా రవీంద్ర శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన జిల్లా వ్యవసాయ కార్యాలయం నుంచి బదిలీపై ముదిగుబ్బకు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారి లక్ష్మీనరసింహులు అనంతపురం జిల్లా రైతు శిక్షణా కేంద్రానికి బదిలీపై వెళ్లారు. ఆ స్థానంలో రవీంద్ర బాధ్యతలు స్వీకరించారు.

● నల్లమాడ: మండల ఏఓగా అబ్దుల్‌హాక్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న శంకర్‌నాయక్ బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నంద్యాల జిల్లా అవుకు మండలంలో ఏఓగా పనిచేస్తున్న అబ్దుల్‌హాక్ బదిలీపై నల్లమాడకు వచ్చారు.

● తనకల్లు : మండల వ్యసాయాధికారిగా భారతి శుక్రవారం బాధ్యత లు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఏఓ శ్రీహరినాయక్ బదిలీపై కదిరికి వెళ్లారు. ఆయన స్థానంలో నల్లచెరువు ఏఓగా పనిచేస్తున్న భారతిని నియమించారు. వారు మాట్లాడుతూ రైతులు ఏ సమస్య ఉన్న నేరుగా తమను సంప్రందించవచ్చని తెలిపారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడి ఎంపిక

అమడగూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని భగత్‌సింగ్ ఆటో యూనియన్ స్టాండ్‌లో శుక్రవారం సీఐటీయూ నాయకుడు బావయ్య అధ్యక్షతన ఆటో యూనియన్ మండల అధ్యక్షుడిగా వేణుగోపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, ట్రాన్స్ పోర్టు యూనియన్ జిల్లా నాయకుడు కుళ్లాయప్ప, మండలాధ్యక్షుడు కేశవ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ గ్రామసభ

అమడగూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని మహ్మదాబాద్, కసముద్రం పంచాయ తీల్లో ఉపాధి కూలీలు చేసిన పనులపై అధికారులు ఇటీవల పరిశీలించారు. దానికి సంబంధించి శుక్రవారం సామాజిక తనిఖీ గ్రామసభను మహ్మదాబాద్ గ్రామ సచివాలయం వద్ద నిర్వహిం చారు. 2023-24కు సంబంధించిన అప్పటి టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్లు నమోదుచేసిన మస్టర్ల తనిఖీ అనంతరం కూలీల సమక్షంలో నివేదికను కేంద్ర బృందం ఎస్‌ఆర్పీ నీలకంఠ, డీఆర్పీ శం కర్ వివరించారు. ఇంకుడుగుంతలు, ఫాం పాండ్లు, ట్రెంచ్‌లు, పంచాయతీరాజ్ సిమెంటు రోడ్ల పనుల వివరాలు వెల్లడించారు. శనివారానికి పది పంచాయతీల్లో గ్రామసభలు ముగిస్తామ న్నారు. మండలకేంద్రంలో సోమవారం మండల సామాజిక సభ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అమరావతిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ నల్లప్ప, ఫీల్డు అసిస్టెంట్లు, కూలీలు పాల్గొన్నారు.

విత్తన వేరుశనగ కాయల పంపిణీ

నల్లమాడ, జూన్ 13(ఆంధ్రజ్యోతి) : మండలంలోని దొన్నికోట రైతు సేవా కేంద్రంలో శుక్రవారం టీడీపీ మాజీ కన్వీనర్ కేశవరెడ్డి అధికారులతో కలిసి వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేశారు. నాయకులు గంగులప్పనాయుడు, వెంకటరమణ నాయుడు, నాగరాజునాయుడు, రామప్ప, ఆర్‌ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

● ఓబుళదేవరచెరువు: మండలంలోని తుమ్మలకుంట్లపల్లి పంచాయతీ కేంద్రంలో శుక్రవారం వీపీఏ సరస్వతి ఆధ్వర్యంలో వేరుశనగ విత్తన కాయలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేష్‌నాయుడు, శ్రీరాముల నాయుడు, మునినాయుడు, మైనార్టీ ఇర్షాన్, డీలర్ రఫీ, క్షేత్ర సహాయకులు నరేష్, బాబా, హారూన్ రైతులు పాల్గొన్నారు.

పదిలో ప్రతిభా విద్యార్థులకు సత్కారం



విద్యార్థులను సన్మానిస్తున్న ఎంఈఓ తదితరులు

ధర్మవరంరూరల్, జూన్13(ఆంధ్రజ్యోతి): పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పట్టణంలోని ప్రాఫిట్ షూమార్ట్ కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం సత్కారం చేశారు. పదిఫలితాల్లో ప్రభుత్వ బీఎస్సార్ పాఠశాలకు చెందిన మనోజ్ కుమార్ 594మార్కులు, గణేష్ మున్సిపల్ స్కూల్ విద్యార్థి గౌతమ్ కృష్ణ 593మార్కులు సాధించారు. ప్రాఫిట్‌షూమార్టులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను బ్రాంచ్‌మేనేజర్ విజయ్, ఏరియా మేనేజర్ రవికృష్ణ, ఎంఈఓ గోపాల్‌నాయక్, పట్టణ ఎస్‌ఐ గోపీనాథ్ చేతులమీదుగా ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, సంజీవయ్య, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పిల్లర్ల వద్దే విలేజ్ హెల్త్ క్లినిక్‌లు

- మూడేళ్లుగా నిలిచిపోయిన పనులు
- సరిగా బిల్లులు మంజూరు కాకపోవడంతోనే...
- సరైన వసతులు లేని గదుల్లో కొనసాగింపు



రేగాటిపల్లిలో పిల్లర్లకూ నోచుకుని విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం

ధర్మవరంరూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కేంద్రప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్ (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) భవనాలను మంజూరుచేసింది. వీటి నిర్మాణానికి మూడేళ్ల క్రితమే గత వైసీపీ పాలనలో నిధులు మంజూరుచేసినా నేటికీ పూర్తి కాలేదు. దీంతో పిల్లర్ల వరకే పరిమితమయ్యాయి. గ్రామ సచివాలయాలతో పాటు రైతు భరోసా కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల భవనాలను గత వైసీపీ ప్రభుత్వం ఆయా పంచాయతీల్లో మంజూరు చేసింది. దీంతో పంచాయతీ రాజ్ ఇంజనీర్ల పర్యవేక్షణలో ఉపాధిహామీ నిధులతో భవన నిర్మాణ పనులను చేపట్టారు. మూడేళ్ల క్రితం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అయితే వాటి పనులు ముందుకు సాగలేదు. ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. దీంతో మూడేళ్లుగా ఆ భవనాలు పునాదులకే పరిమితమయ్యాయి. అప్పట్లో సకాలంలో బిల్లులు చెల్లించక పోవడంతో అయినకాడికి కాంట్రాక్టర్లు బిల్లులు చేసుకుని వాటి నిర్మాణాన్ని అర్ధాంతరంగా వదిలేసినట్లు సమాచారం. ధర్మవరం మండలంలో ఎనిమిది విలేజ్ క్లినిక్‌లు మంజూరయ్యాయి. ఒక్కో విలేజ్ క్లినిక్‌కు రూ. 17.50లక్షలు నిధులతో భవన నిర్మాణాలు చేపట్టారు. వీటిలో నిమ్మలకుంట, తుమ్మల, పోతుకుంట మూడు పంచాయతీల్లో మాత్రం భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. నిధుల విడుదలలో జాప్యం కావడంతో మిగిలిన వాటి నిర్మాణాలు పునాదుల వద్దే నిలిచి పోయినట్లు సంబంధిత కాంట్రాక్టర్ల ద్వారా తెలుస్తోంది. అదేవిధంగా నిర్మాణ వ్యయం ఖర్చులు, సామగ్రి, కూలీల ధరలు పెరిగిపోవడంతో పాటు సకాలంలో బిల్లులు చెల్లించక పోవడంతో నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయినట్లు సమాచా రం. దీంతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. ఆ నిర్మాణాలు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి.

పంచాయతీ భవనాల్లోనే కొనసాగింపు

మండలంలోని ధర్మపురి పంచాయతీకి విలేజ్ హెల్త్ క్లినిక్ మంజూరైంది. అయితే పిల్లర్ల వరకే పరిమితమైంది. దీంతో ఆ గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను పాత పంచాయతీ భవనంలో నిర్వహిస్తున్నారు. అయితే పంచాయతీ అధికారులు ఆ భవనాన్ని ఎప్పుడు స్వాధీనం చేసుకున్నా అప్పటి నుంచి ప్రజలకు ఆరోగ్యసేవలు నిలిచిపోయే పరిస్థితి ఉందని గ్రామస్థులు అంటున్నారు. అదేవిధంగా గొట్లూరులో ఆరోగ్యఉపకేంద్రాన్ని గతంలో వైసీపీ నాయకులు కూల్చివేయడంతో ఆ గ్రామంలో కూడా పాత పంచాయితీ భవనంలోనే వైద్య సిబ్బంది ఆరోగ్యసేవలు అందిస్తున్నారు. రేగాటిపల్లిలో మూడేళ్లకు పైగా ఆరోగ్యకేంద్ర నిర్మాణానికి పిల్లర్లవేసి వదిలేశారు. దీంతో ఆ గ్రామంలోని ఓ ప్రైవేటు భవనంలో కేంద్రాన్ని నడుపుతున్నారు. విలేజ్ క్లినిక్‌ల భవన నిర్మా ణాలు ఎప్పుడు పూర్తి అవుతాయోనని ఆయా గ్రామస్థులు ఎదురుచూస్తున్నారు. గత వైసీపీ పాలనలో ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వహించారని, ప్రస్తు ప్రభుత్వంలోనైనా నిధులు విడుదల చేసి ప్రజలకు మెరుగైన ఆరోగ్యసేవలు అందించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



గ్రామాల్లో అర్ధాంతరంగా నిలిచిపోయిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ల భవనాల నిర్మాణాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నిధుల విడుదలకు నివేదికలు పంపించాం. నిధులు విడుదల కాగానే పీఆర్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు, అన్ని భవనాల నిర్మాణాన్ని పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటాం.

- శ్రీరాములు, పంచాయతీరాజ్ డీఈ, ధర్మవరం

వసతిగృహ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

బుక్కపట్నం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని మంజునాథ్‌కాలనీలో ఉన్న బీసీ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం ప్రారంభించినట్లు వసతి గృహం అధికారి లలితమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. కావున మూడో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న బాలికలు ఈ వసతిగృహం ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వసతి గృహంలో పౌష్టికాహారం అదిస్తామన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో వసతిగృహాన్ని ప్రారంభించామని తెలిపారు. 2025-26కు గాను ఆసక్తిగల బాలికలు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

ఆర్వో ప్లాంటు ఏర్పాటుకు భూమిపూజ

ధర్మవరం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో ఆర్వో ప్లాంటుకు బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీశ్‌బాబు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలనీవాసులకు పరిశుద్ధమైన తాగునీటిని అందించడం మంత్రి సత్యకుమార్ యాదవ్ లక్ష్యమన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఆయన ఆహర్నిశలు కృషిచేస్తు న్నారని పేర్కొన్నారు. ఈ ఆర్వో ప్లాంటు ద్వారా కాలనీవాసులకు శాశ్వత తాగునీటి సమస్య తీరినట్టేనన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డోలా రాజారెడ్డి, రవీంద్రారెడ్డి, చిలకల సుధాకర్, పూలకుంట్ల మహేశ్, నరసింహయాదవ్, శ్రీరాములు, ఆదిరెడ్డి, కుళ్లాయప్ప, నాగమణి, సరస్వతి, రాములమ్మ పాల్గొన్నారు.

మండల సమావేశానికి కూడా రారా?

● అధికారులపై స్థానిక ప్రజాప్రతినిధుల ఆగ్రహం

గాండ్లపెంట, జూన్ 13(ఆంధ్రజ్యోతి): అధికారులు మండల సమావేశానికి కూడా హాజరు కారా అంటూ ఎంపీడీఓ వెంకటరామిరెడ్డిని ప్రజాప్రతినిధులు శుక్రవారం పలురువు ప్రశ్నించారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ సోమశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఎంపీడీఓ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖలాధికారుల తీరుపై చర్చించారు. ప్రధానంగా మండలంలో విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయని, సంబంధిత అధికారులు అందుబాటులో ఉండడం లేదని పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కురమామిడి, చామలగొంది పంచా యతీల్లో ఉపాధి పనులను అటవీశాఖాధికారులు అడ్డుకుంటున్నారని సర్పంచ్‌లు శివప్ప నాయుడు, సుధాకర్ తెలిపారు. అన్ని పంచాయతీల్లో పలుచోట్ల కొండగుట్టల్లో పనులుచేస్తున్నారని, ఎక్కడా అడ్డుకోవడంలేదన్నారు. అయితే తమ పంచాయతీల్లో పనులను అడ్డుకోవడం ఏమిటని సర్పంచ్‌లు ప్రశ్నించారు. ఇదిలా ఉండగా సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరు కాకపోవడంపై పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు అసహనం వ్యక్తం చేశారు. సమావేశానికి కూడా పలు శాఖల అధికారులు హాజరు కాకపోతే ఎలా అని ఎంపీడీఓను ప్రశ్నించారు. అలాగే పలు శాఖల పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాబురావు, సీడీపీఓ జయంతి, ఎంఈఓ క్రిష్ణానాయక్, వివిధశాఖల అధికారులు, ఎంపీటీసీ జయరామక్రిష్ణారెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యకు ప్రభుత్వం పెద్దపీట : టీడీపీ

ధర్మవరం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తోందని టీడీపీ 25వ వార్డు ఇన్‌చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక లక్ష్మీచెన్నకేశవపురంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫాంను ఆయన స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు పాఠశాలలో విద్యార్థులకు విద్యాకిట్లను అందజేశామని ఆయన తెలిపారు. క్రమశిక్షణతో కూడి విద్యను అవలంబించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నాగప్ప, టీడీపీ నాయకులు మాధవరెడ్డి, చీమల రామాంజి, క్లస్టర్ ఇన్‌చార్జ్ రామాంజి, గడ్డం సూరి, పందిపోటు రవి, పెద్ద నరసింహులు, బొమ్మలాట శీన తదితరులు పాల్గొన్నారు.

స్థలం విషయమై అన్నదమ్ముల ఘర్షణ

● తమ్ముడి ఆత్మహత్యాయత్నం

ధర్మవరం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం పట్టణ వీఆర్‌ఏ రాము, తమ్ముడు శివ స్థల వివాదంలో ఘర్షణ పడ్డారు. శివ అక్కడే క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. రెవెన్యూ అధికారులు, వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణ వీఆర్‌ఏగా పనిచేస్తున్న రాము, తమ్ముడు శివకు కొంతకాలంగా ఓ ఇంటిస్థలం వివాదం జరుగుతోంది. గతంలో పెద్ద మనుషుల మధ్య పంచాయతీ జరిగింది. పంచాయతీలో పెద్దమనుషులు చెప్పిన విధంగా రాము డబ్బులు ఇవ్వలేదని తమ్ముడు శివ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి గొడవ పడ్డాడు. ఈ క్రమంలో శివ తన వెంట తెచ్చుకున్న క్రిమిసంహారక మందును తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అక్కడున్న వారు ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

స్థల వివాదంలో ఐదుగురి అరెస్ట్

పుట్టపర్తిరూరల్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): స్థల వివాదంలో గొడవప డి మారణాయుధాలతో తొమ్మిది మందిని గాయపరిచిన కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు కొత్తచెరువు అప్‌గ్రేడ్ సీఐ మారుతీ శంకర్ శుక్రవారం రాత్రి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొత్తచెరువు పోలీసుస్టేషన్ పరిధిలోని ధర్మవరం రోడ్డు సర్వే నంబర్ 446లో 7.65 సెంట్లభూమి విషయంలో అనంతపురం వేణుగోపాల్ నగర్‌కు చెందిన తిరుమలశెట్టి సుశీలమ్మ, కొత్తచెరువుకు చెందిన దాల్‌మిల్‌సూరి వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. సూరి అతడి అనుచరులు తమపై దాడి చేసి గాయపరిచారని సుశీలమ్మ ఫిర్యాదుమేరకు కేసునమోదు చేశామని సీఐ తెలిపారు. శుక్రవారం దాల్‌మిల్ సూరి, అతడి భార్య మహాలక్ష్మి, వారి అనుచరులు చిన్నగోడి కుళ్ళాయప్ప, వెల్లూరు అంజనేయులు, వలిపి పెద్దన్న, బండ్లపల్లి ఆదినారాయణ, బైముతక మహేశ్‌ను అరెస్టు చేశామన్నారు. మిగిలిన వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని సీఐ పేర్కొన్నారు.

ప్రశాంత జీవనం గడపాలి : డీఎస్పీ



మాట్లాడుతున్న డీఎస్పీ విజయ్‌కుమార్

పుట్టపర్తిరూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రజలందరూ కలసి మెలసి ఉండాలని, ఎలాంటి గొడవలకు వెళ్ళకుండా ప్రశాంత జీవనం గడపాలని డీఎస్పీ విజయ్ కుమార్ సూచించారు. మండల పరిధిలోని పెడపల్లి మారెమ్మ దేవాలయంలో శుక్రవారం గ్రామ వార్డు సందర్శన కార్యక్రమాన్ని డీఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అనవసర తగాదాల వలన కేసుల్లో ఇరుక్కోవడం జైలుకి వెళ్లడం వంటి వాటితో కుటుంబాలు చిన్నా భిన్నం అవుతాయన్నారు. దాంతో పిల్లల భవిష్యత్తు అంధకారమవు తుందన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు తలెత్తితే నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదుచేయాలన్నారు. అలాగే .సైబర్‌నేరాలు, శక్తియాప్, గంజాయి రవాణా వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ధర్మవరం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సుందరయ్యనగర్‌కు చెందిన దేవాంగం చంద్రశేఖర్(44) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకుడు సంధా రాఘవ, 29, 30వ వార్డుల కోఆర్డీనేటర్ కేశగాళ్ల శ్రీనివాసులు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు చంద్రశేఖర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి తల్లి లక్ష్మీదేవిని పరామర్శించి రూ.15వేలు సాయం అందజేశారు. నాయకులు సదాశివ, తిరుపాల్, చెన్నప్ప, నారాయణస్వామి, అశ్వత్థ, ఆది పాల్గొన్నారు.

వెలుగుచూస్తున్న జగనన్న కాలనీల అక్రమాలు



అక్రమాలు జరిగిన ఎర్రగుంట్లపల్లి జగనన్నకాలనీ

కదిరి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంట్లపల్లి సమీపంలో నిర్మించిన జగనన్న కాలనీలో జరిగిన అక్రమాలు ఒకొక్కటిగా బయటపడుతున్నాయి. ఆ జగనన్న కాలనీలో 1170 ఇళ్ల పట్టాలను గత వైసీపీ ప్రభుత్వంలో పంపిణీ చేశారు. అయితే అప్పటి వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు పలువురు తమ చేతుల్లోకి పట్టాలు తీసుకుని ఇష్టారాజ్యంగా అమ్ముకున్నట్లు సమాచారం. దీనిపై గతంలో ఆంధ్రజ్యోతి దినపత్రిక ప్రత్యేక కథనం ప్రచురించిన విషయం విదితమే. దీనిపై స్పందించిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ జగనన్న కాలనీలో పర్యటించారు. ఆ కాలనీలో జరిగిన అవకతకలపై విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. అయితే కొన్నినెలలుగా అధికారులు ఆ విషయాన్ని పెడచెవిన పట్టారు. ఇటీవలే ఎమ్మెల్యే మరోసారి చొరవతీసుకుని గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన ఇంటిస్థలాలను పరిశీలించాలని, అక్రమాలుంటే బయట పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా మూడు జగనన్న కాలనీలు, బంగారు లక్ష్మణ్ కాలనీ, దేవానంద్‌కాలనీతో పాటు మరికొన్ని సర్వే నెంబర్లలో విచారణచేయాలని ఆదేశించారు. ఆ మేరకు పది రోజుల పాటు అధికారులు విచారణ చేపట్టారు. తుది నివేదికను తయారు చేస్తున్నారు. ఎర్రగుంట్లపల్లి జగన్నకాలనీలో తమకు మోసం చేశారంటూ కొంతమంది లబ్ధిదారులు శుక్రవారం మీడియా ముందుకొచ్చారు. ఇందులో మాజీ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి పట్టాలు అమ్మినట్లు పలువురు ఆరోపించారు. అలాగే కౌన్సిలర్ రంగారెడ్డి ఓ మహిళ వద్ద రూ.1.20లక్షలు తీసుకున్నట్లు తెలిపారు. తాను చిన్న కొట్టు పెట్టుకోవ డానికి రూ. 35వేలు ఇచ్చినట్లు మరో మహిళ తెలిపారు. దీంతోపాటు గత పది రోజులుగా జరిగిన విచారణలో వైసీపీ కౌన్సిలర్లతో పాటు ఇటీవల టీడీపీలో చేరిన కౌన్సిలర్లు కూడా కొంతమంది పట్టాలు అమ్ముకున్న జాబితాలో ఉన్నట్లు సమాచారం. పూర్తి నివేదికలోస్తే , ఇందులో జరిగిన అక్రమాలు వెలుగుచూసే అవకాశముంది.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

తనకల్లు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో శుక్రవారం తల్లికి వందనం పథకం లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. స్థానిక 237 బూత్ కమిటీ కన్వీనర్ చాకివేల శిరీష ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వైసీపీ పాలనలో ఒక్కరికి మాత్రమే అమ్మఒడి పథకాన్ని ఇచ్చారన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అందరికి అమ్మకు వందనం రూ.13వేలు వేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో ప్రియాంక, అంజలి, వనజా, జానకీ, నాజీయా, మస్తాన్, తల్లిదండ్రులున్నారు.

కొరవడిన సమయపాలన

● సకాలంలో అందుబాటులో ఉండని సచివాలయ సిబ్బంది



మధ్యాహ్నం 12కే తాళంపడిన బుక్కపట్నం సచివాలయం- 2

బుక్కపట్నం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): గ్రామ/ వార్డు సచివాలయాల ద్వారా స్థానికంగానే ప్రజలకు సేవలందిచాన్న ఉద్దేశ్యంలో సచివాలయ వ్యవస్థను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందుకు విరుద్ధంగా కొన్ని సచివాలయాల సిబ్బంది సమయ పాలన పాటించకుండా విధులకు డుమ్మాకొడుతున్నారు. దీంతో అవసరాల నిమిత్తం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన బుక్కపట్నంలోని సచివాలయం -2 సిబ్బంది శుక్రవారం సమయ పాలన పాటించలేదు. ఉదయం 11గం టలకు కార్యాలయం తెరచి 12గంటలకు మూసి వేయడం గమనా ర్హం. వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు సచివాలయం వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే తల్లికి వందనం అర్హుల జాబితాను సైతం నోటీసు బోర్డులో ఉంచక పోవడం ఏమిటని ప్రజ లు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఆ సచివాలయ కార్యదర్శి సిద్ధిక్‌ను వివరణ కోరగా సిబ్బంది తీరుపై విచారించి, ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

● ఎంఈఓకు ఏఐఎస్‌ఎఫ్ నాయకుల వినతి

కదిరిఅర్బన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శ్రీచైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు శుక్రవారం ఎంఈఓ చెన్నక్రిష్ణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీచైతన్య పాఠశాలలో ప్రీప్రైమరీకి అనుతులు లేకుండానే అడ్మిషన్లు నిర్వహిస్తున్నారన్నారు. టైక్నో, ఐకాన్, పేర్లతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు నిర్వహిస్తున్న ఆ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని విద్యార్థి సంఘాలతో కలసి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మహేంద్ర, బాబ్‌జాన్, మహేష్‌నాయక్, విజయ్ తదితరులున్నారు.

'అహ్మదాబాద్ విమాన ప్రమాదం బాధాకరం'

ధర్మవరం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన చాలా బాధాకరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేశ్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో చాలా మంది మృతి చెందారన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

పాఠశాలకు టీవీ, ఆర్వో ప్లాంటు వితరణ



టీవీని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

కొత్తచెరువు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాతదేవరపల్లి ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టీవీ, ఆర్వో వాటర్ ప్లాంటును డాక్టర్ ఆర్వేటి శివయ్య, డాక్టర్ ఆర్వేటి పరంధామ వితరణ చేశారు. వాటిని శుక్రవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ... సొంత గ్రామంలోని పాఠశాల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం ఎంతో గొప్పవిషయమన్నారు. ప్రతి ఒక్కరు వీరిలాగా ఆలోచించి పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

తొలగని వైసీపీ రంగులు



రావులచెరువు సచివాలయానికి వైసీపీ జెండా, రంగులు ఉన్న దృశ్యం

ధర్మవరంరూరల్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని రావులచెరువు గ్రామ సచివాలయానికి వైసీపీ జెండా రంగులు ఇంకా దర్శనమిస్తున్నాయి. వాటిని తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. సచివాలయానికి ముందుభాగంలోనే వైసీపీ జెండా రంగులు వేశారు. అప్పట్లో ప్రభుత్వ భవనాలకు పార్టీజెండా రంగులు వేయకూ డదని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన అవేవీ పట్టించుకోకుండా ఆ గ్రామ సచివాలయానికి వైసీపీ రంగులు వేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినా ఇంకా అధికారులు ఆ రంగులను తుడిపేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తోందని పలువురు విమర్శిస్తున్నారు. అది సచివాలయమా లేక వైసీపీ కార్యాలయమా అన్నట్లుగా ఉందని ఆ గ్రామ సచివాలయానికి వెళ్లే ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే గ్రామ సచివాలయ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని రాయలచెరువు గ్రామస్థులు పేర్కొంటున్నారు.

న్యూస్ బాక్స్

మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న కమిషనర్ మల్లికార్జున

హిందూపురం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): హిందూపురం మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సంగం శ్రీనివాసులును తన మాతృశాఖకు బదిలీచేయగా ఆ స్థానంలో ప్రొద్దుటూరులో పనిచేస్తున్న మల్లికార్జునను ఇక్కడకు బదిలీ చేశారు. ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని, గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో నిధులు అత్యధికంగా తీసుకొచ్చేందుకు ప్రయత్నించి పట్టణం అభివృద్ధి చేస్తానన్నారు. మునిసిపల్ అధికారులు, సిబ్బంది కమిషనర్‌కు స్వాగతం పలికారు.

నగర పంచాయతీ కమిషనర్‌గా జగన్నాథ్



మడకశిర టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మడకశిర నగర పంచాయతీ కమిషనర్‌గా పగడాల జగన్నాథ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉద్యోగల సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న రంగస్వామిని అనంతపురం నగర కార్పొరేషన్ కార్యదర్శిగా బదిలీ చేశారు. కడప జిల్లా కమలాపురం మున్సిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జగన్నాథ్‌ను నగరపంచాయతీకి కమిషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

ఏఓగా కవితారాణి



చిలమత్తూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండల వ్యవసాయాధికారిగా కవితా రాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సోమందేపల్లి మండలం నుంచి ఆమె ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఏఓ వంశీకృష్ణ అనంతపురం జేడీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఏఈఓ మాట్లాడుతూ 21న అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందుతుందన్నారు. అందుకోసం అర్హత గల రైతు ఆయా సంబంధిత రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఈకేవైసీ తప్పక చేసుకోవాలన్నారు. విత్తన వేరుశనగ కాయలు కావాల్సిన రైతులు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి

● బాధ్యతలు స్వీకరించిన మార్కెట్‌యార్డ్ కార్యదర్శి



కార్యదర్శిని సత్కరిస్తున్న మండీ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు

హిందూపురం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ యార్డ్ కార్యదర్శి నరసింహమూర్తి అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న కార్యదర్శి చంద్రమౌళిని బదిలీ చేయగా ఆయన స్థానంలో నరసింహమూర్తిని నియమించారు. ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు మండి మర్చెంట్స్ అసోసియేషన్ నాయకులు శ్రీకాంత్, దీపక్, శ్యామ్ బాబు, ఆదిశేషు, నాగ, నిఖిల్, మల్లికార్జున సత్కరించారు.

వ్యవసాయాధికారి బదిలీ

రొద్దం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): రొద్దం వ్యవసాయాధికారి నివేదిత బదిలీపై అనంతపురం అగ్రికల్చర్ ల్యాబ్‌కు వెళ్లారు. పెనుకొండ వ్యవసాయాధికారి చందనను రొద్దం ఇన్‌చార్జి ఏఓగా ఉన్నతాధికారులు నియమించారు.

ఏఐఎస్ఎఫ్ ధర్నా



ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

గోరంట్ల, జూన్ 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల ఎదుట శుక్రవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ధర్నా చేశారు. ఫీజుల పేరుతో తల్లిదండ్రులను పీడీస్తూ, పుస్తకాలను విద్యాసంస్థలు అమ్మకుండా ఆన్‌లైన్ ద్వారా యాజమాన్యం ఇంటికి పంపుతున్నారని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహమూర్తి, శేషం మహేంద్ర ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ప్రైమరీ, ప్రీప్రైమరీ లేకున్నా, తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి పెద్ద ఎత్తున ఫీజులు వసూలు చేస్తూ మోసం చేస్తున్నారన్నారు. ఇంతజరుగుతున్నా విద్యాధికారులు పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో మునిగి తెలుతున్నారని ఆరోపించారు. నాయకులు అభిలాష్, చంద్రశేఖర్, మహేష్, జగన్మోహన్, భరత్, పవన్‌కుమార్, కార్తిక్, నవీన్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం



హేమావతి గ్రామ ఎస్సీ కాలనీలో బోరు వేస్తున్న దృశ్యం

అమరాపురం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని హేమావతి గ్రామం పాత ఎస్సీ కాలనీలో తాగునీటి కొరత తీవ్రంగా ఉంది. 15రోజుల నుంచి ట్యాంకరు ద్వారా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఇంటింటికి తాగునీటిని అందిస్తున్నారు. సమస్యను శాసనసభ్యుడు ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లడంతో సమస్యను పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. కొత్తగా బోరును తవ్వించడంతో నీరు సమృద్ధిగా పడ్డాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, గొల్లమరనపల్లి రామచంద్రప్ప, మాజీ సర్పంచ్ కుమార్‌స్వామి, తిమ్మన్న గౌడ, రంగప్ప, నరసింహనాయక్, వార్డుమెంబర్ సిద్దేశ్వర, రంగజ్జ, గోపాల్, లింగరాజ్, ప్రభాకర్‌చ, రమేష్, ఓబుల్‌రాజు పాల్గొన్నారు.

రహదారి అధ్వానం..!

● ఇబ్బంది పడుతున్న గుడిపల్లి ప్రజలు
● ఏళ్లుగా మరమ్మతుకు నోచుకోని వైనం
● పట్టించుకోని అధికారులు





అధ్వానంగా ఉన్న గుడిపల్లి రహదారి

సోమందేపల్లి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుడిపల్లి రహదారి అధ్వానంగా మారింది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు చంద్ర, కిష్టప్ప, శీన, రమేష్, వెంకటేశ్, శ్రీనివాసులు, రాము, రంగనాథ్ అన్నారు. కాంగ్రెస్ హయాంలో బీటీ రోడ్డును నిర్మించారన్నారు. ప్రస్తుతం గుంతలుతేలి ద్విచక్రవాహనం సైతం వెళ్లలేని విధంగా తయారైందన్నారు. ఈ రహదారిగుండా గుడిపల్లి చిన్న బాబయ్యపల్లి, తుంగోడు గ్రామాలను కలుపుతూ 6 కి.మీ మేర రోడ్డు ఉందన్నారు. ఈదారిగుండా వెళ్తే హిందూపురానికి దగ్గరవుతుందని తెలిపారు. సోమందేపల్లి ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం నిత్యం ప్రయాణం చేస్తుంటారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్డును పూర్తిగా విస్మరించారన్నారు. మరమ్మతులు సైతం చేపట్టలేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కొలువుతీరడం మంత్రి సవిత నియోజకవర్గంలో గ్రామం ఉండటంతో రోడ్డు నిర్మాణంపై మంత్రి చొరవ చూపాలని వారు కోరుతున్నారు. ఇటీవల గ్రామంలో సజ్జగంట రంగనాథస్వామి ఉత్సవాలు ఘనంగా జరిగాయన్నారు. ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్ర తమిళనాడు నుంచి వందలాది మంది భక్తులు తరలి వచ్చారన్నారు. ఎంతో చరిత్ర కలిగిన 12వ శతాబ్దం నాటి ఆలయం గుడిపల్లిలో ఉందన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారన్నారు. అయితే రహదారి సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి గ్రామానికి వెళ్లే రహదారిని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

ఈ రోడ్డుకు మోక్షం ఎన్నడో..?

అగళి, జూన్ 13(ఆంధ్రజ్యోతి) : మండలం ఇరిగేపల్లి మండే మారెమ్మ దేవాలయం నుంచి గాయిత్రి కాలనీ వరకు నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డుపై ప్రయాణించాలంటే ఇబ్బంది పడాల్సిందే. తారు రోడ్డువేశారు.. కంకరతేలింది. ప్రయాణం నరకప్రాయంగా మారిందని గాయిత్రి కాలనీ వాసులు హెచ్‌డిహళ్లి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు వచ్చే రోడ్డు ఇదే. అయినా పట్టించుకోవడంలేదన్నారు. ఇరిగేపల్లి జాతీయ రహదారి హెచ్‌డిహళ్లికి వెళ్లే రోడ్డుకు అనుకుని ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



కంకర తేలిన గాయిత్రికాలనీ రోడ్డు

యోగాంధ్ర నిర్వహణకు అధికారుల నియామకం

గుడిబండ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని పంచాయతీ గ్రామాల్లో 14న శనివారం నిర్వహించేందుకు అధికారులను నియమించినట్లు ఎంపీడీఓ కేశవరెడ్డి తెలిపారు. గుడిబండ పంచాయతీకి డీటీ కళ్యాణ్‌చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి ప్రకాశ్, దేవరహట్టి పంచాయతీ ఏఓ వీరనరేష్, ఓంకార్, సీసీ గిరికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కమలమ్మ, అగ్రికల్చర్ అసిస్టెంట్ మహేష్, మందపల్లికి డిప్యూటీ ఎంపీడీఓ నాగరాజునాయక్, హార్టికల్చర్ అసిస్టెంట్ ఉమా, రాళ్లపల్లికి ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ హరి, పంచాయతీ కార్యదర్శి పరిపూర్ణాచారి, మోరుబాగల్‌కు మండల ఇంజనీర్ సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి రాజప్పలను నియమించినట్లు ఎంపీడీఓ తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని ఉదయం 6.30 నుంచి 8.30 గంటల వరకు అధికారులు హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీఓ కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెనుకొండ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): అత్యవసర మరమ్మతుల కారణంగా పెనుకొండ పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నారాయణస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం పట్టణ ప్రాంతంలో ఉదయం 9-30నుంచి మధ్యాహ్నం 1-30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

'తల్లికి వందనం' డబ్బు పడనివారు దరఖాస్తు చేసుకోండి

పెనుకొండ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): తల్లికి వందనం డబ్బులు పడని తల్లులు ఈనెలాఖరులోగా గ్రీవెన్స్‌లో దరఖాస్తు చేసుకోవాలని టీడీపీ పట్టణ కన్వీనర్ శ్రీరాములుయాదవ్ కోరారు. శుక్రవారం అమ్మకు వందనం మంజూరైన జాబితాలను ఉంచిన సచివాలయాలను నాయకులు పరిశీలించారు. జాబితాలో డబ్బులు పడనివారి లబ్ధిదారుల లిస్టును పరిశీలించి అలాంటివారు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు. నాయకులు శ్రీరాములు, రమణమ్మ, సుబ్రహ్మణ్యం, పులగూర్ల శ్రీనివాసులు, నంజుండ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గోరంట్ల, జూన్13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎస్సీ,ఎస్టీ, సన్నచిన్నకారు రైతులు నీటి పారుదలతోపాటు డ్రైల్యాండ్ హార్టికల్చర్ ద్వారా పండ్లు, పూలచెట్ల పెంపకానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఎంపీడీఓ నరేంద్రకుమార్ తెలిపారు. ఉపాధి పథకం కింద మండలానికి 200 ఎకరాలు పండ్లతోటలకు మంజూరు చేశారన్నారు. పండ్ల చెట్లు, పూల మొక్కలు 19 రకాలను ప్రభుత్వమే సరఫరా చేస్తుందన్నారు. రైతులు సొంతంగా తెచ్చుకుంటే ఆ మొత్తం చెల్లిస్తుందన్నారు. ఇందుకోసం గుంతల తవ్వకం మొదలు, నీటి సరఫరా, నిర్వాహణ తదితర పనులకోసం మూడేళ్లపాటు ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తున్నారు. ఆసక్తిల రైతులు దరఖాస్తుచేసుకోవాలని, ఇతర సమాచారం కోసం ఉపాధి ఇబ్బందిని కానీ, కార్యాలయంలోకానీ సంప్రదించవచ్చన్నారు.

పిల్లలను బాగా చదివించాలి: సీడీపీఓ



గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న చిన్నారులతో సీడీపీఓ

మడకశిర రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): చిన్నారులను బాగా చదివించాలని సీడీపీఓ నాగమల్లేశ్వరి సూచించారు. శుక్రవారం మండలంలోని గుర్రపుకొండ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కేంద్రంలోని విద్యార్థులన 1వ తరగతిలో చేర్పించారు. సీడీపీఓ మాట్లడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను బాగా చదివించాలన్నారు. కార్యక్రమంలో సూపవైజర్ లీలావతి, శ్రీదేవి అంగన్‌వాడీ కార్యక్తలు పాల్గొన్నారు.

తుమ్మల మారెమ్మకు ప్రత్యేక పూజలు



గుడిబండ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వెలసిన తుమ్మల మారెమ్మకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూలతో అలంకరించి పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

అరుణాచలానికి స్పెషల్ బస్సు

పెనుకొండ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): అరుణాచలం వెళ్లే భక్తుల సౌకర్యార్థం పెనుకొండ డిపో నుంచి స్పెషల్ బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ రంగభాష్యం ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకు వెళ్లే భక్తులు ముందుగా టికెట్లు రిజర్వ్ చేసుకోవాలన్నారు. రాను పోను టికెట్ ధర ఒక్కొక్కరికి పెద్దలకు రూ.1350, పిల్లలకు రూ.680 సూపర్ లగ్జరీ పుష్‌బ్యాక్ బస్సును ఏర్పాటు చేశామన్నారు. ఆసక్తిగలవారు పెనుకొండ డీఎం 9959229965 నంబరును సంప్రదించగలరు.


ఉగ్రేగౌడ్ మృతి టీడీపీకి తీరనిలోటు



మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న గుండుమల తిప్పేస్వామి

రొళ్ల, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలం ఎం.రాయాపురం పంచాయతీ బండ్రేపల్లి గ్రామానికి చెందిన ఉగ్రేగౌడ మృతి టీడీపీ తీరని లోటని మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి అన్నారు. శుక్రవారం గ్రామానికి వెళ్లి ఉగ్రేగౌడ మృతదేహానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మార్కెట్‌యార్డ్ చైర్మన్ గురుమూర్తి, మండల కన్వీనర్ దాసిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈరన్న, జడ్పీటీసీ అనంతరాజు, సిద్దగంగప్ప, గంగప్ప పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



మంగాపురంలో కాఫీవిత్ వైసీపీలో పాల్గొన్న ఉష శ్రీచరణ్

పెనుకొండ రూరల్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఓట్లకోసం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉష శ్రీచరణ్ అన్నారు. శుక్రవారం పెనుకొండ నగర పంచాయతీ మంగాపురంలో కాఫీ విత్ వైసీపీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి గత వైసీపీ పాలనలో జగన్ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేవని, ప్రస్తుతం సీఎం అందిస్తున్న పథకాలు సకాలంలో రావడంలేదని విమర్శించారు. మండల కన్వీనర్ బోయనరసింహ, కొండలరాయుడు, జయశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఎంపీడీఓ

పెనుకొండ రూరల్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ నరేష్‌కృష్ణ ఉపాధ్యాయులకు, ఏజెన్సీ నిర్వాహకులకు హెచ్చరించారు. మంత్రి సవిత ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని శెట్టిపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీఓ తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా అని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ కచ్చితంగా పాటించాలన్నారు. కూరగాయలు, వంటనూనెల్లో నాణ్యత పాటించాలన్నారు. లేనిపక్షంలో ఏజెన్సీలపై చర్యలు ఉంటాయన్నారు.

భోజనం వడ్డించిన ప్రధానోపాధ్యాయుడు

రొద్దం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఎం.కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకుడు రాకపోవడంతో ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ సొంత ఖర్చులతో విద్యార్థులకు శుక్రవారం భోజనం చేయించి వడ్డించారు. గురువారం ఏజెన్సీ నిర్వాహకుడు తమకు బిల్లులు రాలేదని భోజనం చేయడానికి రామని భీష్మించడంతో ఒకరోజు పిల్లలు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రధానోపాధ్యాయుడు సొంత ఖర్చులు పెట్టుకుని పిల్లలకు ఇబ్బందులు కలగకుండా మధ్యాహ్న భోజనం వడ్డించారు.



ఎం.కొత్తపల్లి పాఠశాలలో భోజనం వడ్డిస్తున్న ప్రధానోపాధ్యాయుడు



రక్తదానం చేసిన ఎంపీడీఓకు సర్టిఫికెట్ అందజేస్తున్న చైర్మన్, వైద్యాధికారులు

ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయండి

● మున్సిపల్ చైర్మన్ రమేష్

హిందూపురం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయాలని మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎమ్మెల్యే పీఏ వీరయ్య కోరారు. శుక్రవారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పలువురు రక్తదానం చేశారు. కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, ఎంతో మంది కొన్ని సందర్భాల్లో రక్తం అందక చనిపోతున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు. డీసీహెచ్ఓ తిప్పేనాయక్, ఎంపీడీఓ సరస్వతి, సూపరింటెండెంట్ లింగణ్ణ, డాక్టర్ చరణ్‌కుమార్, డీటీ మైనుద్దీన్, రిటైర్డ్ ఆర్డీఓ విశ్వనాథ్ పాల్గొన్నారు.

సిల్కుకాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

పట్టణంలోని సిల్కుకాలనీ అభివృద్ధికి చర్యలు చేపడతామని మున్సిపల్ చైర్మన్ రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన సిల్కుకాలనీలో పర్యటించారు. అక్కడ నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మురుగు కాలువ నిర్మాణం చేపడతామని, సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. చైర్మన్ వెంట మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం



నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పెనుకొండ, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దామని అధ్యక్షుడు రుద్ర సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఎమ్మార్పీఎస్ పెనుకొండ నియోజకవర్గ అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని వాడవాడలా నిర్వహించాలన్నారు. ప్రతి మాదిగ ఇంటిపై జెండా ఆవిష్కరించాలన్నారు. అనంతరం గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో చనిపోయిన వారికి ఆత్మశాంతి కలగాలని రెండు నమిషాలు మౌనం పాటించారు. నాయకులు రామాంజనేయులు, పెద్దన్న, హంటర్ ప్రసాద్, పోతులయ్య, సూర్యనారాయణ, రాజు, బైలాంజి, రమేష్ పాల్గొన్నారు.

ప్రశాంత జీవనం గడపండి



గ్రామస్థులతో మాట్లాడుతున్న సీఐ జనార్దన్

లేపాక్షి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): గొడవలు లేకుండా కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవనం గడపాలని హిందూపురం రూరల్ సీఐ జనార్దన్ అన్నారు. శుక్రవారం కంచిసముద్రం గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో కొందరి ఇళ్లను తనిఖీచేసి వాహనాల రికార్డులను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో కొత్త వ్యక్తులు, అనుమాతులుగా ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనవసరమైన గొడవలు చేసుకుని జైళ్లకు వెళ్లరాదన్నారు. ఎస్ఐ నరేంద్ర, ఏఎస్ఐ షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

నీటికుంటను తలపిస్తున్న రహదారి



చెరువును తలపిస్తున్న కాచికుంట గ్రామ రహదారి

అమరాపురం, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని కాచికుంట గ్రామంలో వర్షం పడితే ప్రధాన రహదారి నీటి కుంటను తలపిస్తోందని గ్రామస్థులు అంటున్నారు. రహదారిలో వర్షకాలంలో రోడ్డుపై నీరు నిలిచి కుంటను తలపిస్తోంది. ఎన్నిసార్లు పంచాయతీ కార్యదర్శికి విన్నవించినా పట్టించుకోవడంలేదని గ్రామస్థులు వాపోతున్నారు. వారాల కొద్ది రహదారిపై నీరు నిలుస్తున్నాయని, దీంతో దోమలు, ఈగలతో కంపు కొడుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు ముదిరాజు, బీరలింగప్ప, నాగరాజు, చిక్కన్న, మంజునాథ్, రాజప్ప కోరారు.

విద్యా కిట్ల పంపిణీ



విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ ఉమేష్

అగళి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జడ్పీటీసీ ఉమేష్ చేతులమీదుగా విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, బూట్లు, సాక్సులు, డిక్షనరీలు, బ్యాగు, బెల్ట్‌లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం వీటిని పంపిణీ చేయడం హర్షించతగ్గ విషయమని ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయులు మస్తాన్, కరియన్న, వాల్మీకి సంఘం ఉపాధ్యక్షుడు రమేష్, భూతరాజు, షౌకత్, ఎంపీటీసీ నాగోజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరాపురం: హేమావతి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యా కిట్లను హెచ్ఎం లీలావతి, పాఠశాల కమిటీ చైర్మన్ సిద్దేశ్వరప్ప పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాజు, సీఆర్పీలు గురుశాంతమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

చిలమత్తూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఒకరు గాయపడగా, పాడి ఆవు మృతి చెందింది. మండలంలోని 544-ఈ జాతీయ రహదారిలో వడ్డిచెన్నంపల్లి వద్ద రోడ్డు పక్కన మేత మేస్తున్న పాడి ఆవును, అక్కడే ఉన్న అజయ్ అనే వ్యక్తిని హిందూపురం వైపు నుంచి వెళుతున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. పాడి ఆవు మృతిచెందగా, వడ్డిచెన్నంపల్లికి చెందిన అజయ్ తీవ్రంగా గాయపడ్డాడు. అక్కడున్న వారు అతనిని 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన పాడి ఆవు వడ్డిపల్లిచెన్నంపల్లికి చెందిన పెద్దింటి గుడిబండప్పకు చెందినదిగా గుర్తించారు. పోలీసులు ప్రమాదానికి కారణమైన వాహనం కోసం గాలిస్తున్నారు.